సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
18వ వసంతంలోకి
శనివారం 5 అక్టోబర్ 2024 పేజీలు 10

## తొలగనున్న హైటెక్ సిటీ

# ట్రాఫిక్ కష్టాలు

● సైబరాబాద్ జాయింట్ సీపీ, జోనల్ కమిషనర్‌తో కలిసి పర్యటన ● లెమన్ ట్రీ హెటల్ నుంచి యశోదా ఆసుపత్రి వరకు పనుల పరిశీలన ● పర్వత నగర్ మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం ● సున్నం చెరువులో మురుగు ప్రవాహానికి అడ్డుకట్ట ● దుర్గం చెరువు ఎస్టీపీకి మళ్లించడానికి కొత్త సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణం ● రెండో రోజు పలు ప్రాంతాల్లో ఎండీ అశోక్ రెడ్డి పర్యటన



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): మాదాపూర్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇక్కట్లు తొలగించేందుకు 3 శాఖల ఆధ్వర్యంలో సంయుక్త కార్యాచరణ చేపట్టనున్నారు. ఇక్కడి ప్రాంత నివాసులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ జామ్ సమస్యను పరిష్కరించేందుకు జలమండలి, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖలు దీన్ని చేపట్టనున్నాయి. ఈ మేరకు ట్రిడెంట్ హెటల్ నుంచి యశోదా ఆసుపత్రి వరకు ఉన్న 5 కిలోమీటర్ల వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సైబరాబాద్ జాయింట్ సీపీ

మిగతా 2లో

## గౌడ సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే కెపి వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : గౌడ సంక్షేమ సంఘం అభివృాఎద్ధికి తన వంతు సహాయ సహ కారాలు అందిస్తానని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లో కుత్బుల్లాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు కూన రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లా పూర్ లో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణంతోపాటు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించాలని కుత్బుల్లాపూర్ గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గౌడ సంక్షేమ సంఘానికి నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కూన శ్రీరాములు గౌడ్, మద్దెల జైరాజ్ గౌడ్, కూన సుధాకర్ గౌడ్, బాస్పల్లి వ్యాస్ గౌడ్ , కూన శ్రవణ్ గౌడ్, నల్ల ప్రసాద్ గౌడ్, మద్దెల మధు గౌడ్, సంక్షేమ సంఘం సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపత్కాలంలో అండగా నిలుస్తున్న సీఎం సహాయ నిధి : ఎమ్మెల్యే కెపి వివేకానంద్





కొంపల్లి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపత్కాలంలో అండగా నిలుస్తూ, నిరు పేదల్లో భరోసా నింపుతోందని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ కు చెందిన టి.వెంకటేశ్వర్లు, కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లికి చెందిన ఎన్.లక్ష్మీనారాయణ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి టి.వెంకటేశ్వర్లు తండ్రి టీ బాలేశ్వరయ్య రూ.1,10,000, ఎన్.లక్ష్మీనారాయణ తండ్రి ఎన్. వీర రాజు రూ.2,75,000 లకు ఎల్ఓసీ మంజూరు చేయించి, శుక్రవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సిటీతో నగరంలో మౌలిక సదుపాయాలు

- మొదటి దశలో 421 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులు
- రెండో దశలో 405 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేబీఆర్ చుట్టూ ట్రాఫిక్ క్రమద్ధీకరణకు 826 కోట్ల వ్యయం తో 6 జంక్షన్ అభివృద్ధి.ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా జంక్షన్‌లో అండర్ పాస్‌తో పాటు ఫ్లై ఓవర్ నిర్మాణాలు. దీంతో హైదరాబాద్ రూపు రేఖలు మారే అవకాశం. నగరంలో వివిధ ప్రాంతాల నుండి మాధాపూర్, హైటెక్ సిటి, గచ్చిబౌలి, కొండాపూర్ వెళ్ళే వారికి ట్రాఫిక్ సమస్య లేకుండా సిగ్నల్ రహితంగా వెళ్లేందుకు వెసులుబాటు.6 జంక్షన్‌లను రెండు దశల్లో చేపట్టేందుకు ప్రతిపాదనలు.అండర్ పాస్‌లో వర్షపు నీరు లేకుండా నిర్మాణ, డిజైన్‌లు. సవ్య దిశలో వెళ్లేందుకు అండర్ పాస్, అపసవ్య దిశలో వెళ్లేందుకు ఫ్లై ఓవర్‌ల నిర్మాణం.కేబీఆర్ చుట్టూ సిగ్నల్ రహిత రవాణా సౌకర్యం.అరు జంక్షన్ నిర్మాణాలాతో హైదరాబాద్ ఇమేజ్ మరింత పెరిగే అవకాశం. ఫ్లైఓవర్ నిర్మాణం పరిశీలిస్తే జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వద్ద వై షేప్‌లో రోడ్డు నంబర్ 45 నుండి కేబీఆర్ మీదుగా యూసఫ్‌గూడ వరకు.కేబీఆర్ పార్కు ఎంట్రెన్స్ జంక్షన్ నుండి రోడ్డు 36 వైపు నాలుగు లైన ఫ్లై ఓవర్.యూసఫ్‌గూడ సైడ్ నుండి 45 జంక్షన్ వైపు 2 లైన్ల ఫ్లై ఓవర్.కేబీఆర్ ఎంట్రెన్స్ , ముగ్ధ జంక్షన్. జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ నుండి క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ వైపు 2 లైన్ అండర్ పాస్ మూడు లైన్ల యూని డైరెక్షన్‌లో పంజాగుట్ట వైపు నుండి జూబ్లీ చెక్ పోస్టు వైపు ,కేబీఆర్ పార్క్ పార్క్ ఇంట్రెస్ట్ జంక్షన్ నుండి పంజాగుట్ట వైపు మూడు లైన్ల అండర్ పాస్.రోడ్డు నంబర్ 45 జంక్షన్ ఫిల్మ్ నగర్ జంక్షన్ నుండి జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వైపు 2 లైన్ల అండర్ పాస్,జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ నుండి రోడ్ నెంబర్ 45 వైపు 2 లైన్ల ఫ్లై ఓవర్. ఫిల్మ్ నగర్ జంక్షన్ మహారాజ అగ్రసేన్ జంక్షన్ నుండి రోడ్ నెంబర్ 45 జంక్షన్ వైపు రెండు లైన్ల అండర్‌పాస్ ఫిలింనగర్ జంక్షన్ నుండి మహారాజ అగ్ర సేన్ జంక్షన్ వైపు రెండు లైన్ల ఫ్లైఓవర్.మహారాజ అగ్రసేన్ జంక్షన్ క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ నుండి ఫిలింనగర్ జంక్షన్ వైపు 2 లైన్ల అండర్ పాస్,ఫిలింనగర్ జంక్షన్ నుండి రోడ్ నెంబర్ 12 వైపు రెండు లైన్ల ఫ్లై ఓవర్.క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ కేబీఆర్ పార్కు సైడ్ నుండి మహారాజ అగ్రసేన్ వైపు 2 లైన్ల అండర్ పాస్ మహారాజ అగ్రసేన్ నుండి రోడ్డు నంబర్ 10 వైపు రెండు లైన్ల ఫ్లై ఓవర్.క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ కేబీఆర్ పార్కు సైడ్ నుండి మహారాజ అగ్రసేన్ వైపు 2 లైన్ల ఫ్లై ఓవర్,మహారాజ అగ్రసేన్ జంక్షన్ రోడ్డు నంబర్ 10 వైపు 2 లైన్ల ఫ్లైఓవర్‌గా రూపుదిద్దుకునే అవకాశం ఉన్నట్లుగా సమాచారం.

## వెనుక బడిన వర్గాల విద్యార్థి యువత అభ్యున్నతి కోసం యాదవ్ చాంబర్ ఆఫ్ కామర్స్ స్టార్టప్ ఆవిర్భావం

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : రాష్ట్రం లోని వెనుకబడిన వర్గాల విద్యార్థి, యువత అభ్యున్నతి కోసం యాదవ్ చాంబర్ ఆఫ్ కామర్స్ స్టార్టప్ పనిచేస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పోలం విజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. యాదవ్ చాంబర్ ఆఫ్ కామర్స్ స్టార్టప్ ఆవిర్భావం సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షులు డాక్టర్ ప్రకాశ్ యాదవ్తో కలిసి మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో బీసీలు వెనుకబడి ఉన్నారని, పాలక ప్రభుత్వాలు తగిన ప్రోత్సాహాన్ని అందించలేదన్నారు. అలాంటి తరుణంలో పారిశ్రామిక రంగంలో బీసీలను ప్రోత్సహించడంతో పాటు నైపుణ్యాభివృాఎద్ధి, పరిశ్రమల స్థాపన, అంత్రప్రిన్యూషిప్ కోసం తగినంత సహకారం అందిస్తామన్నారు. భారత ప్రభుత్వం ఎంఎస్ఎంఈలకు భారీగా నిధులను కేటాయించిందని, దానిని ఔత్సాహిక యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఐఐసీ ద్వారా లీజ్ విధానాన్ని తీసుకువచ్చిందని, పరిశ్రమలు పెట్టుకోవాలంటే స్థలం కోసం 60 శాతం రుణ సదుపాయం కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం కోసం తమ సంస్థ ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఎన్నో చర్యలు




తీసుకుంటున్నప్పటికి సరైన అవగాహన లేకపోవడం మూలంగా యువత వాటిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని అలాంటి వారి కోసం తమ సంస్థ అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తుందని , ఉపాది అవకాశాల కోసం విదేశాలకు వెళ్ళాల్సిన అవసరం లేదని ఇక్కడే వారి ప్రతిభకు తగ్గ అవకాశాలు అందే విధంగా తాము వారికి సహకారం అందిస్తామని అన్నారు .సమావేశం లో పారిశ్రామిక వేత్త నికిత్ యాదవ్ ,పరిశ్రమల శాఖ అధికారి గట్టు శ్రీ హరి ,కృష్ణ యాదవ్ తదిరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో శ్రీ గజలక్ష్మి దేవి అలంకారాన్ని దర్శించిన డాక్టర్ కోట నీలిమ



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భాగంగా గజలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారిని సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోట నీలిమ అమ్మ వారిని దర్శించుకున్నారు.శుక్రవారం మహంకాళి దేవాలయంలో సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోట నీలిమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతు లతో ఉండాలని వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అధికారులు భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఏర్పాట్లను ఆమె పరిశీలించి ఆలయ ఈఓ, ఇన్స్పెక్టర్ పరశురాముల్లను అడిగి తెలుసుకున్నారు. భక్తుల సౌకర్యాలు, ఏర్పాట్ల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె

### భక్తుల సౌకర్యాల ఏర్పాటుపై అధికారులతో పర్యటన



అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఉత్పత్తులు అందించాలి

### ఎమ్మెల్యే కెపి వివేకానంద్





కొంపల్లి మేజర్ న్యూస్ : పరిశుభ్రతతో నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం 132 జీడిమెట్ల డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీలో రామ్ విలాస్, రాహుల్, రవి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆగ్రా మిఠాయి వాలా స్వీట్ హౌస్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అంగూరి పేట వంటి మిఠాయి రుచులను కుత్బుల్లాపూర్ ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆగ్రా మిఠాయి వాలా వ్యాపారం దినదినాభివృాఎద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావ్, సుధాకర్ గౌడ్, ఆటో బలరాం, యేసు, నదీం రాయ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, రాములు యాదవ్, కుంతి మల్లేష్, కాలే గణేష్, విజయ్ హరీష్, అరుణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొలగనున్న హైటెక్ సిటీ

# ట్రాఫిక్ కష్టాలు

**మొదటి పేజి తరువాయి** :జోయల్ డేవిస్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కలిసి పర్యటించారు. లెమన్ ట్రీ హోటల్ నుంచి ట్రిడెంట్ హోటల్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో.. అక్కడున్న ఎయిర్ వాల్వ్ లను సమీపానికి తరలించడానికి జాయింట్ సీపీతో చర్చించారు. అవి తరలిస్తే.. రోడ్డు విస్తరణ పనులు చేపడతామని జాయింట్ సీపీ అన్నారు. రోడ్డు విస్తరణ పనులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా తరలింపు ప్రక్రియను చేపడతామని ఎండీ సమాధానం చెప్పారు. అక్కడ్నుంచి మాదాపూర్ యశోదా ఆసుపత్రి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల్లో ధ్వంసమైన సీవరేజ్ పైపులైన్లు పరిశీలించారు. వాటిని సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. ఒక్కసారి ఇక్కడి పనులు పూర్తయితే.. మాదాపూర్, మైండ్ స్పేస్, హైటెక్ సిటీ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇక్కట్లు కొంత వరకు తొలగిపోతాయి. తర్వాత వారు పర్వతా నగర్ లో పర్యటించారు. పర్వత నగర్ చౌరస్తా దగ్గర రోడ్డుకు ఇరువైపులా ఉన్న రెండు మ్యాన్ హోళ్ల నుంచి మురుగు పొంగడం, ప్రతిరోజూ ఒక ఎయిర్ టెక్ మిషన్.. ఆ సమస్యను పరిష్కరించడానికి పనిచేయడం, ట్రాఫిక్ మళ్లింపు కోసం ఓ కానిస్టేబుల్ విధులు నిర్వర్తించడం నిత్యకృాఎత్యం. ఈ ప్రాంతాన్ని చౌరస్తా నుంచి సున్నం చెరువు వరకు పర్యటించి.. అక్కడున్న ఔట్ లెట్ ను ప్రైవేట్ వ్యక్తులు ధ్వంసం చేసినట్లు గుర్తించారు. దీనివల్లే ప్రతి రోజూ ఈ రహదారిపై మురుగు పొంగి సీవరేజ్ ఫిర్యాదులు రావడంతో.. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పర్వత నగర్ సిగ్నల్ నుంచి రోడ్ నంబర్.45 వరకు కొత్త సీవరేజ్ పైపు లైన్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు సంబంధిత ప్రతిపాదనల్ని సిద్ధం చేయాలని ఎండీ సూచించారు. ఇక్కడ ఉత్పన్నమయ్యే మురుగు నీటిని సున్నం చెరువులోకి చేరకుండా మళ్లించి దుర్గం చెరువు ఎస్టీపీ ద్వారా శుద్ధి చేయనున్నారు. ఈ రెండు కార్యక్రమాల్ని 90 రోజుల స్పెషల్ డ్రైవ్ లో భాగంగా చేపట్టి పూర్తి చేయనున్నట్లు ఎండీ అశోక్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, జీఎం, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్-2024 బ్రోచర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 3న హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం, యూసఫ్‌గూడ వద్ద 19వ ఓపెన్ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్-2024 పోటీలు నిర్వహించనున్నట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జీఎస్ గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రవీంద్ర భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మణి, జోనల్ ఇంచార్జ్ బాపురావు, అసిస్టెంట్ జోనల్ ఇంచార్జ్ కిషోర్, డివిజనల్ ఇంచార్జ్ దయాకర్ పాల్గొని పోటీల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రవీంద్ర భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ మణి మాట్లాడుతూ, "క్రీడలు మన శారీరక, మానసిక ఆరోగ్యానికి కీలకమని, కరాటే వంటి క్రీడలు ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని" పేర్కొన్నారు. "క్రీడలు పిల్లలను ఒత్తిడి నుంచి విముక్తులను చేయడమే కాకుండా, జీవితంలో ఎలాంటి సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని అందిస్తాయి. ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీల్లో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకోవాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు తమ వివరాల కోసం సెల్: 9494112424 నంబర్‌లో సంప్రదించవచ్చని చెప్పారు.

## 7న నగరంలో పాకాల అలయ్ బలయ్



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : ఈనెల 7న బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉదయం 10 గంటలకు జనగామ జిల్లా, కొడకండ్ల మండలం, పాకాల గ్రామ అలాయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బి విద్యాకుమార్, వి సోమయ్య, జిలకర రవికుమార్, బొట్టు మంచి సుధాకర్ , గోలి ప్రకాష్, బుర్కా చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా వారు కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాకాల అలాయి బలాయి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రేటర్ పరిధిలో విద్య ఉద్యోగం వ్యాపారం చేస్తున్న పాకాల గ్రామస్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయగలరని వారు వెల్లడించారు.

### ఖైరతాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



ఖైరతాబాద్,మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి ఖైరతాబాద్ జోనల్ కార్యాలయంలో టాక్స్ విభాగం అధ్యక్షులు మంద రవి ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆటలు ఆడి పాటలు పాడు తు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

### సంస్కార భారతి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు

హైదరాబాద్ / మేజర్ న్యూస్: సంస్కార భారతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని, పద్మశ్రీ కళాకృష్ణ, కేకేవి శర్మ, వాడ్రేవు శివాజి, నిరంజన్, బీజుగం సరిత, అధితి నాగ్, సుష్మ నెల్లూట్ల వెల్లడించారు. హిమాయత్ నగర్ లోని కేశవ మెమోరియల్ హైస్కూల్ లో ఈనెల 5, శనివారం సాయంత్రం 5గంటలకు,200 మంది ఆడపడుచులతో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుక మ్మలను తీరొక్క పూలతో అలంకరించుకొని రావాలని. సాంప్రదాయ బతుకమ్మ పాటలతో కోలాటం ఆటలతో ఆ అమ్మవారిని పూజించుకుందామని పిలుపు నిచ్చారు. సంస్కార భారతి-తెలంగాణ. ఆధ్వర్యంలో జరుగనున్న బతుకమ్మ వేడుకలకు మహిళందరు ఆహ్వానితులే అన్నారు.

# సైయెంట్ డిఎల్ఎం గ్లోబల్ ఫుట్‌ప్రింట్‌ను విస్తరించింది




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీ అయిన సైయెంట్ డిఎల్ఎం, యునైటెడ్ స్టేట్స్‌లో ఉన్న ప్రముఖ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్ కంపెనీ అయిన ఆల్టెక్ ఎలక్ట్రానిక్స్ ని కొనుగోలు చేస్తున్నట్లు ఈరోజు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక చర్య సైయెంట్ డిఎల్ఎం యొక్క వృద్ధి ప్రణాళికలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఉత్తర అమెరికా మార్కెట్‌లో దాని ఉనికిని విస్తరించడం మరియు కీలక రంగాలలో దాని సామర్థ్యాలను బలోపేతం చేయడం. ఆల్టెక్ ఎలక్ట్రానిక్స్, మెడికల్ , హెల్త్‌కేర్ మరియు ఇండస్ట్రియల్ రంగాలలో బలమైన పాదముద్రతో, ఈ రంగాలలో సైయెంట్ డిఎల్ఎం సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుంది మరియు సైయెంట్ డిఎల్ఎం కి విభిన్న కస్టమర్ బేస్‌ను జోడిస్తుంది. సముపార్జన అనేక ఫార్చ్యూన్ 500 క్లయింట్‌లను సైయంట్ డిఎల్ఎం యొక్క పోర్ట్‌ఫోలియోకు మరియు అనేక ఇతర కీలక క్లయింట్‌లతో వ్యూహాత్మక నిశ్చితార్థాలకు జోడిస్తుంది. అదనంగా, ఆల్టెక్ ఎలక్ట్రానిక్స్ దాని ఐ టి ఏ ఆర్ సర్టిఫికేషన్‌తో, పెరుగుతున్న యూ ఎస్ డిఫెన్స్ మార్కెట్‌ను పరిష్కరించడానికి సైయెంట్ డిఎల్ఎంని బాగా ఉంచింది. ఈ సముపార్జన ద్వారా సైయంట్ డిఎల్ఎం దాని తయారీ సామర్థ్యాన్ని గణనీయంగా విస్తరింపజేస్తుంది, ప్రపంచవ్యాప్తంగా తన ఖాతాదారులను తీర్చడానికి అదనంగా 80,000 ఎస్ ఎఫ్ టి తయారీ ప్రాంతాన్ని జోడిస్తుంది.

ఈ సముపార్జన భౌగోళిక పాదముద్రను విస్తరించడానికి, వ్యూహాత్మక క్లయింట్‌లను జోడించడానికి మరియు క్లయింట్ సామీప్యతను పెంచడానికి సైయంట్ డిఎల్ఎం యొక్క వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌కు అనుగుణంగా ఉంది.

# నిబంధనలకు కట్టుబడి పనిచేసే ఇన్కార్ గ్రూప్, కస్టమర్లకు భరోసా ఇవ్వడంలోనూ కృషి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: 17 సంవత్సరాలుగా ఇన్కార్ గ్రూప్ సంస్థ, తమ విశ్వసనీయతకు పేరుగాంచింది. అత్యున్నత నైతిక విలువలతో తాము నిర్వహించే అన్ని కార్యకలాపాల్లో సమగ్రత, పారదర్శకతను పాటిస్తోంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఇన్కార్ గ్రూప్ తన వినియోగదారులు, భాగస్వాములు, వాటాదారులతో నమ్మకమైన సంబంధాలను ఏర్పరచుకుంది.

ఇటీవల కొంతమంది తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇన్కార్ గ్రూప్ యొక్క ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అయిన ఇన్కార్ లేక్ సిటీకి సంబంధించి సోషల్ మీడియా వేదికగా నిరాధారమైన ఆరోపణలు చేశారు. అయితే ఇన్కార్ గ్రూప్ ఈ ఆరోపణలను ఖండించి, తాము అన్ని చట్టపరమైన నిబంధనలు మరియు నియమాలను పాటిస్తున్నామని స్పష్టం చేసింది. సంబంధిత అధికారుల నుండి అన్ని అనుమతులు పొందిన ఈ ప్రాజెక్ట్‌పై అవాస్తవ ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంస్థ డిమాండ్ చేస్తోంది.

ఈ సందర్భంగా ఇన్కార్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సూర్య పులగమ్ మాట్లాడుతూ ఇన్కార్ గ్రూప్ తన ప్రతి ప్రాజెక్ట్‌ను అత్యంత జాగ్రత్తగా నిర్వహిస్తుంది. మా నిబద్ధత, నాణ్యత, నైతిక విలువలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయి. మా ప్రాజెక్టులకు అనేక అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి ఇదే కారణం. ఇన్కార్ లేక్ సిటీ ప్రాజెక్టుపై సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవ ప్రచారం దురదృష్టకరం. కొంతమంది స్వార్థ లాభాల కోసం మా సంస్థను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతో ఈ తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారు. మా సంస్థ ఎల్లప్పుడూ పారదర్శకంగా, నైతికంగా పనిచేస్తుంది. మేము అన్ని చట్టపరమైన విధానాలను పాటిస్తున్నాము. మా భాగస్వాములు మరియు వినియోగదారుల విశ్వాసం మాకు అత్యంత ముఖ్యమైనది. ఈ అవాస్తవ ప్రచారం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మేము వెనుకాడము. అని అన్నారు. ఇన్కార్ గ్రూప్ తమ ప్రతి ప్రాజెక్టును అత్యంత జాగ్రత్తగా నిర్వహిస్తుంది. ప్రతి ప్రాజెక్టుకు ముందు, మా లీగల్ టీమ్ సభ్యులు సమగ్రమైన ఆడిట్‌లు నిర్వహించి, అన్ని ప్రోటోకాల్స్‌ను పాటిస్తారు. పటాన్‌చెరు సమీపంలోని ఇన్కార్ లేక్ సిటీ ప్రాజెక్టు విషయంలో కూడా ఇదే జరిగింది. తమపై వస్తున్న అవాస్తవ ప్రచారం ఉన్నప్పటికీ, మా భాగస్వాములు మాకు నిరంతర మద్దతు ఇస్తున్నందుకు మేము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు

# టాటా సోల్‌ఫుల్ కార్న్ ఫ్లేక్స్+ను లాంచ్ చేస్తున్న టాటా సోల్‌ఫుల్

★ఇందులో ప్రతి ఫ్లేక్‌లో మిల్లెట్స్ ప్రయోజనాలు ఉన్నాయి




హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఆరోగ్యకరమైన స్నాక్స్, అల్పాహార తృణధాన్యాలకు (బ్రే క్‌ఫాస్ట్ సీరియల్స్‌కు) ప్రసిద్ధి చెందిన టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ నుండి వచ్చిన ప్రముఖ బ్రాండ్ టాటా టాటా సోల్‌ఫుల్ తమ తాజా ఆవిష్కరణ: టాటా టాటా సోల్‌ఫుల్ కార్న్ ఫ్లేక్స్+ను ఆవిష్కరించింది. ఇప్పుడు మిల్లెట్స్-ప్రయోజనాలతో ఉన్న కార్న్ ఫ్లేక్స్ రెండు రుచికరమైన వేరియంట్లలో అందుబాటులో ఉన్నాయి-ఒరిజినల్ (475, 260 లలో లభిస్తుంది), హనీ ఆల్మండ్ (450, 170 లలో లభిస్తుంది) భారతీయ అభిరుచులకు సరిపడేలా తయారుచేయబడింది.

మార్కెట్‌లో అధిక-ఫైబర్ కార్న్ ఫ్లేక్స్ సరిగ్గా అందుబాటులో లేకపోవడాన్ని గుర్తించి, టాటా సోల్‌ఫుల్ ఇప్పుడు కార్న్ ఫ్లేక్స్+ను తయారు చేసింది, ఇందులో ప్రతి ఫ్లేక్‌లో జొన్నలతో పాటు మొక్కజోన్నను కలిపిన ప్రత్యేకమైన మిశ్రమం ఉంటుంది. ఈ వినూత్న తృణధాన్యాలు (ఇన్నోవేటివ్ సీరియల్) ఫైబర్ కంటెంట్‌ను పెంచడంతో పాటు కొలెస్ట్రాల్ లేకుండానే ఆస్వాదించే రుచిని అందిస్తుంది, అలాగే బాగా కరకరమంటుంది: ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించే భారతీయ కస్టమర్లకు గొప్ప ఎంపికగా నిలుస్తుంది. టాటా సోల్‌ఫుల్ కార్న్ ఫ్లేక్స్+ ఇప్పుడు రుచితో కూడిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని బ్రేక్ ఫాస్ట్, స్నాక్స్‌గా అందిస్తుంది. ఈ ప్రత్యేకమైన మిశ్రమాన్ని గోరువెచ్చని పాలతో కలిపి తిన్నప్పుడు కూడా కరకరమంటూ చాలా బాగుంటుంది, ఆరోగ్యకరమైన, అనుకూలమైన ఆహార పరిష్కారాలను కోరుకునే కుటుంబాలకు ఇది తగిన ఎంపిక.

ఈ పోడక్ట్ మిల్లెట్లను రోజువారీ ఆహారంలో ఆధునిక రీతిలో ప్రధానమైనవిగా చేసేందుకు టాటా సోల్‌ఫుల్ మిషన్‌తో అనుసంధానించబడి ఉంటుంది. వీరి మిషన్‌లో భాగంగా, టాటా సోల్‌ఫుల్ మిల్లెట్స్ యొక్క ఉపయోగాలు ఆవిష్కరించడం ద్వారా, అలాగే కాలానుగుణంగా, అనుకూలమైన ఆహార ఫార్మాట్లలో అందచేయడం ద్వారా తృణధాన్యాల విలువ పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీ పోర్ట్‌ఫోలియో ఇప్పటికే మిల్లెట్ మ్యూస్లీ, రాగి బైట్స్, మసాలా ఓట్స్+ వంటి అనేక రకాల మిల్లెట్ ఆధారిత ప్రొడక్ట్‌లను కలిగి ఉంది, అన్నీ ఒకే విధమైన ఆరోగ్యకరమైన పద్ధతులతో తయారుచేయబడ్డాయి.

బ్రేక్ ఫాస్ట్ తృణధాన్యాల విభాగంలోకి టాటా సోల్‌ఫుల్ వారి విస్తరణ దేశ్ కే మిల్లెట్స్-ప్రతి భారతీయ గృహానికి అందుబాటులో ఉండేలా రాగి, జొన్నలు, సజ్జలు వంటి సాంప్రదాయ ధాన్యాలను తయారు చేసేందుకు ఒక ఉద్యమానికి -ఊతమిచ్చి ప్రోత్సహించే వారి అంకితభావాన్ని కనబరుస్తుంది.

ప్రోడక్ట్ లాంచ్‌పై సోల్‌ఫుల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రసిక ప్రశాంత్ మాట్లాడుతూ ఇలా అన్నారు, టాటా సోల్‌ఫుల్‌లో ఆరోగ్యకరమైన స్నాక్స్, బ్రేక్‌ఫాస్ట్ కేటగిరీలలో తీరని అవసరాలను గుర్తించడానికి మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము. పెరుగుతున్న కస్టమర్ల ప్రాధాన్యతలు, ఆరోగ్యం అలాగే శ్రేయస్సుపై గురించి పెరుగుతున్న అవగాహనతో, వినూత్న పరిష్కారాలతో ఈ గ్యాప్‌లను తగ్గించడం మాకు చాలా ముఖ్యం. టాటా సోల్‌ఫుల్ కార్న్ ఫ్లేక్స్+ను లాంచ్ చేసే ఈ ప్రయాణంలో ఒక ముందడుగు ఏమిటంటే, అధిక ఫైబర్, ఆరోగ్యకరమైన బ్రేక్ ఫాస్ట్‌ను ఎంపిక చేసుకోవాలనుకునే వారి స్పష్టమైన డిమాండ్‌ను పూర్తి చేస్తుంది. టాటా సోల్‌ఫుల్ కార్న్ ఫ్లేక్స్ + దేశ మంతటా బ్రేక్ ఫాస్ట్ టేబుల్లను ఎలా మెరుగుపరుస్తుందో చూడడానికి మేము సంతోషిస్తున్నామన్నారు.

ఈ లాంచ్‌లో టాటా సోల్‌ఫుల్ ఆహార పరిశ్రమలో వారి ఆవిష్కరణకు తమ నిబద్ధతను మళ్లీ ధృవీకరిస్తుంది. బ్రాండ్ తన మిల్లెట్ ఆధారిత ప్రొడక్ట్‌లు రేంజ్‌ను విస్తరించడాన్ని కొనసాగించాలని, వాటిని ప్రస్తుత 21వ శతాబ్దానికి తగట్టుగా మార్చాలని యోచిస్తోంది.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM- VI ADDL. METROPOLITAN MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : L.B.NAGAR

O.S. NO. 765 OF 2024

Between:-

Smt. KattaLaxmi& others ....Plaintiffs

And

The Tahsildar, Uppal Mandal & All Concerned ... Defendants

The General public is hereby informed that my clients i.e. Smt. KattaLaxmi& others had filed O.S.No.765of2024 before the Hon'ble Court to declare the plaintiffs as legal heirs of deceased Katta @ KummariRamulu in respect of the Suit Schedule Property-A, B & C. The Hon'ble Court ordered notice to the general public inviting objections for the above Suit filed by the Plaintiffs. In case, any person(s) have any claim or interest in respect to the suit schedule properties or objections to the above suit, they shall appear in person or through counsel before the Hon'ble II Addl.Junior Civil Judge -cum-VI Addl.Metropolitan Magistrate, Mechal-Malkajgiri District,At L.B.Nagar,on 26.11.2024 at 10-30 A.M. failing which the above matter will be decided on merits & any objections received thereafter will not be entertained.

SCHEDULE 'A' PROPERTY

All that the Plot No.105, admeasuring 28.3 sq.yards, or 23.8 sq.mtrs, in Sy.No.30, 37,39 & 40, situated at Babanagar, Nacharam Village ,Uppal Mandal, Medchal-Malkajgiri district, and bounded by:North: Road 15 ft. South: by Plot No.104, East:by Plot No. 106 & West:by Plot No.105 part.

SCHEDULE 'B' PROPERTY

All that the agriculture land, admeasuring Ac.3.24 guntas Sy.no.94/1, and Ac.0.24 guntas, Sy.no.95, Situated at Rekulapally Village, Gadwal Mandal, Jogulamba Gadwal District and bounded by:North :PeddaKenalKaluva, South:Land of Nakka Laxmanna, East: Land of Boya Pullaiah & West:Land of Golla Chinnaiah.

SCHEDULE 'C' PROPERTY

All that the agriculture land, admeasuring Ac.0.24 guntas Sy.no.95, Situated at Rekulapally Village, Gadwal Mandal, Jogulamba Gadwal District and bounded by:North :PeddaKenalKaluva, South: Land of Ramulu, East:Land of Golla Chinnaiah & West:Land of Hanumanth.

// BY ORDER OF THE COURT \\

K.Kondaiah, Advocate,
Flat No. 102, First Floor, H.No.4-6/7,
Plot No. 34, Gandhi Nagar, Lane No.8,
Meerpet,Balapur (M),Hyd-97.

## 'బతుకమ్మ పాటలను బతికించాలి' : డా.బండారు సుజాతాశేఖర్




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః రచయి త్రులు,రచయితలు మౌఖిక జానపద సాహిత్యమైన బతుకమ్మ పాటను బతికించాలని బతుకమ్మ పాటల పరిశోధకురాలు డా.బండారు సుజాతాశేఖర్ పేర్కొన్నారు.రవీంద్రభారతిలో బతుకమ్మపై కవిసమ్మే ళనం జరిగింది. ఓ సెషన్కు ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. కవులు తాము సొంతంగా రాయడమే గాక జానపదంగా తరతరాలుగా వస్తున్న బతుకమ్మ పాటలను వెలికితీసి భద్రపరచాలని ఆమె సూచించారు. సంగీతం,నృత్యం, కళాసమాహారంగా ఉన్న బతుకమ్మ సందడిని సంప్రదాయ నృత్యరీతిగా తయారు చేయాలని కోరారు. ఎలాంటి డీజేలు లేకుండా స్వీయంగా పాటపాడుతూ బతుకమ్మ పాటలను ప్రచారం చేయాలని దీనికోసం తెలంగాణ సాహిత్య అకాడమీ, సాంస్కృతికశాఖలు పూనుకో వాలని ఆమె కోరారు.మంచి పనిచేయాలంటే ఎంతో కష్టమైందని , మంచి పనికి తొలి అడుగు వేయాలని బండారు సుజాతా శేఖర్ సందేశమిచ్చారు.మన సాహిత్యాన్ని పరిపుష్టమం చేసిన సాహిత్యం బతుకమ్మ జానపద సాహిత్యమేనని అన్నారు. 15సంవత్సరాల్లో పురుషులు స్త్రీలతో పాటు ఎన్నో బతుకమ్మ పాటలు రాయడం గొప్పవిషమ యాన్నారు. నృత్యకళా రూపకంగా బతుకమ్మ పాటలను బతికించాలని సుజాతాశేఖర్ సూచిం చారు. నేచరగా పాడిన పాటలను ప్రచారం చేయా లని మన నగరంలోని అపార్టమెంట్స్లో మహిళలకు ఈ పాటలను పరిచయం చేయాలని కోరారు.

## నాగాలాండ్ పర్యాటక శాఖ హార్న్ బిల్ మ్యూజిక్ ఫెస్టివల్ ప్రమోషనల్ ఈవెంట్




మాదాపూర్ మేజర్ న్యూస్ : ప్రపంచ స్థాయిలో పోటీపడేలా రాష్ట్ర పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అనేక అత్యంత ఆకర్షణీయమైన విజిటింగ్ ప్లేస్ లను రాష్ట్ర పర్యాటక రంగం దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన స్పష్టం చేశారు. వసతులు కల్పించి, మార్కెటింగ్ చేసి పర్యాటకులను ఆకర్షించడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని అన్నారు. హైదరాబాద్ మాదాపూర్ హెచ్ఐసీసీలో నాగాలాండ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హార్న్ బిల్ మ్యూజిక్ ఫెస్టివల్ ప్రమోషనల్ ఈవెంట్ కి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నాగాలాండ్ టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు ఆ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి టెన్ జెన్ ఇమ్నా అలాంగ్, బృందం ఇక్కడికి చేరుకున్నారు. తెలంగాణ పర్యటక ప్రదేశాన్ని ఔనత్వానత్వాన్ని ప్రపంచానికి తెలిపేందుకు దుబాయ్, అమెరికాలో అంతర్జాతీయ టూరిజం సదస్సుకు వెళ్తున్నామని వందలకోట్ల విలువైన పర్యటక ఆస్తులకు తగిన విధంగా ఉపయోగించేందుకు వృద్ధిలోకి తీసుకొస్తామని మంత్రి పేర్కొన్నారు. నాగాలాండ్ మంత్రి టెన్ జెన్ ఇమ్నా అలాంగ్ మాట్లాడుతూ నాగాలాండ్ రాజధాని కోహిమాలో ఈనెల 18 నుంచి 21 వరకు దేశంలోనే అతిపెద్ద హార్న్ బిల్ మ్యూజిక్ ఫెస్టివల్ ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. భారతదేశంలోని అతిపెద్ద బ్యాండ్ కాంపిటీషన్ గా నిలవబోతుందని... ఈ పోటీల్లో ప్రథమ స్థానం నిలిచిన విజేతలకు 20 లక్షల రూపాయలు రెండు మూడు స్థానాల్లో నిలిచిన వారికి పది లక్షల రూపాయలు ఐదు లక్షల నగదును వ్యక్తిగతంగా టాలెంట్ను చూపిన వారికి ఐదు లక్షల విలువైన సంగీత పరికరాలను అందజేస్తామని తెలిపారు. తెలంగాణ ఏపీ లతో కలిసి పర్యట అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. వేడుక నిర్వహణకు తెలుగు రాష్ట్రాల నుంచి సుచిర్ ఇండియా గ్రూప్, శ్రేయాస్ ఈవెంట్స్ గ్రూప్ సంస్థలతో నాగాలాండ్ శాఖ అవగాహన బృందం అగ్రిమెంట్ చేసుకుంది. సుచిర్ ఇండియా గ్రూప్ ఎండి కిరణ్, శ్రేయాస్ గ్రూప్ ఎండి డైరెక్టర్ శ్రీనివాస్, ఆర్టిస్ట్ కనెక్ట్ సంస్థ సీఈవో ఉజ్వల్ ముఖియా, నాగాలాండ్ సీఎం సలహాదారుడు అబూ మెహ తా, టీఏఎఫ్ఎంఏ సంస్థ ఛైర్మన్ తేజ మీరు, నాగాలాండ్ టూరిజం డిపార్ట్మెంట్ అధికారులు ప్రముఖ తెలుగు సంగీత దర్శకుడు రమణ గోగుల పాల్గొన్నారు. అనంతరం నాగాలాండ్ టూరిజం బృందం చేసిన మ్యూజికల్ కన్సర్ట్ తో పాటు.. మ్యూజిక్ డైరెక్టర్ రమణ గోకుల చాలా కాలం తర్వాత వేదిక పైన తెలుగు పాటలు ఆలపిస్తూ అలరించారు. ఈ సందర్భంగా రమణ గోగుల మాట్లాడుతూ నాగాలాండ్ లో నిర్వహించేటువంటి హార్న్ బిల్ మ్యూజిక్ ఫెస్టివల్ లో తెలుగు బాణిలను వినిపించనున్నానని.. ఆయన తెలిపారు. మరికొద్ది రోజుల రోజుల్లోనే తెలుగు ప్రేక్షకులకు మళ్లీ తన సంగీతాన్ని కొత్త ఒరవడిలో వినిపించేందుకు సిద్ధమవుతున్నానని.. గతంలో సంగీతంలో తాను డిఫరెంట్ మ్యూజిక్ ని అందించి ఎలా అయితే అలరించాడో... అంతకు రెట్టింపు న్యూ మ్యూజిక్ ట్రాక్స్ తో ఇప్పుడున్న మ్యూజిక్ అభిమానులకు నచ్చినట్టుగా తన సంగీతాన్ని అందిస్తూనే పాటను కూడా పాడనున్నట్టు ఆయన తెలిపారు.

## స్వాగత తోరణం నిర్మాణానికి శంకుస్థాపన

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ లోని షిర్డీ నగర్ కాలనీవాసులు ఏర్పాటు చేసిన కాలనీ స్వాగత తోరణం నిర్మాణానికి శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నరసింహులు, నర్సింగ్ రావు, చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి,వీరబాబు, విక్రమ్ రెడ్డి,షబీరుద్దీన్, రామకృష్ణ,రవి,పభ్రాకర్, లింగం, వెంకటయ్య,పవ్రీణ్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్ పరికరాల ఏర్పాటుకు స్థలాల పరిశీలన



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి రూ.31.05 లక్షలతో ఓపెన్ జిమ్ పరికరాలను మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణం, చంద్రపురి కాలనీలో ఏర్పాటుకు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రీత్యా మహిళలు సైతం వ్యాయామాలు చేసుకోవడానికి ప్రత్యేక చొరవతో ఓపెన్ జిమ్ పరికరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, నాణ్యత ప్రమాణాలతో ఓపెన్ జిమ్ పరికరాలను త్వరలో ప్రజలకు అందుబాటులో తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ స్వప్న, డబ్ల్యూఐ సీతారాం మరియు బిజెపి నాయకులు పన్నాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాణిగంజ్ ఎక్స్ రోడ్స్ వద్ద రాంగ్ రూట్ స్పెషల్ డ్రైవ్ తనిఖీలు

### – మహంకాళి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉపశంకర్





డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఉపశంకర్ మరియు ఆయన బృందం రాణిగంజ్ క్రాస్ రోడ్స్ వద్ద బాంబే హోటల్ దగ్గర స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఉల్లంఘన కింద సీజ్ చేసిన 100 కంటే ఎక్కువ వాహనాలు మరియు ఉల్లంఘించిన వారికి చలాన్లు జారీ చేయబడ్డాయి. వాహన యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించి వాహనాన్ని సంబంధిత యజమానులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఉపశంకర్ మాట్లాడుతూ రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయడం డ్రైవర్కే కాకుండా ఎదురుగా వచ్చే వాహనాలకు కూడా ప్రమాదకరమన్నారు. అదే వాహనం అదే ఉల్లంఘన కింద పట్టుబడితే వాహన యజమాని మరియు డ్రైవర్పై చాలా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

### శంభీపూర్ రాజు




దుందిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవలకు, అన్నదాన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వాన పత్రికలను పలువురు ఈ సందర్భంగా అందజేశారు.

## శ్రీ గాయత్రి దేవి అలంకరములో శ్రీ సరస్వతి అమ్మవారు

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలోశ్రీ దుర్గా మాత ఆలయ్ములో ప్రత్యేక అభిషేకము, అలంకారము, సామూహిక కుంకు మార్చన మరియు వేద పందితులచే శ్రీ చండీ హోమము నిర్వహించడం జరిగినది. సామూహిక కుంకుమార్చన, చండీ హోమములో భక్తులు, ఆలయ కార్యనిర్వహ ణాధికారి . ప్రేం కుమార్ రావు పాల్గొనడం జరిగింది.



# సిబియస్ చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌ని ప్రారంభించిన నటి వైష్ణవి చైతన్య





హైదరాబాద్ మేజర్ న్యూస్ : నల్లగండ్ల ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) ప్రారంభోత్సవం జన సందోహంతో ఘణంగా జరిగింది. ప్రముఖ సినీనటి కుమారి వైష్ణవిచైతన్య ప్రారంభించారు. అందరికి అందుబాటు ధరలలో వన్ స్టాప్ మాల్ సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) నల్లగండ్ల లో ప్రారంభించబడడం ఎంతో సంతోషదాయకమని హైదరాబాద్ లో ప్రతి చిన్న అవసరానికి, అది ఇంట్లో ఫంక్షన్లకైనా, షూటింగ్ కాస్ట్యూంలకైనా తాము మొదటిగా వెళ్ళేది సిబియస్ (చందన బ్రదర్స్ షాపింగ్ మాల్) కేనని, ఇక్కడ లభించే డిజైన్లూ - వెరైటీలూ వేరెక్కడా లభించవని, అందుకే ఇది హైదరాబాదీల ఫేవరిట్ షోరూంగా మారిందని అని . ఇక మొదటిగా తామే షాపింగ్ చేయాలని వచ్చిన కస్టమర్ల ఆనందానికైతే హద్దేలేకుండా పోయింది ముఖ్యంగా స్త్రీల సంతోషం పట్టనలవి కాకుండా ఉంది. ప్రారంభోత్సవ ఆఫర్లతో అతి తక్కువ ధరలతో ఉన్న చీరలను చూసి మురిసిపోతూ షాపింగ్ బట్టలలో చీరలను నింపేయడం ప్రతి ఫ్లోర్లోనూ కనిపించింది. అని అన్నారు. ఈ సందర్భంగా షోరూం మేనేజింగ్ డైరెక్టరు జానా సురేష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల అనుబంధ సంస్థ తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించిన ప్రతి చోటా అతి తక్కువ కాలంలోనే అక్కడి ప్రజల మన్ననలతో నెం.1 షోరూంగా నిలుస్తుండడం తమకు ఎంతో ఉత్సాహాన్ని, మరిన్ని ప్రదేశాలలో ప్రారంభించాలనే ప్రోత్సాహాన్ని అందిస్తుందని, నల్లగండ్ల విషయంలోనైతే షోరూం తీర్చిదిద్దడంలో గాని, ఇక్కడి ప్రజల అభిరుచికి సరిపడే వస్త్రాలు ఎంపిక చేయడంలోగాని ప్రత్యేక శ్రద్ధ పెట్టడంవలన ఇక్కడి కస్టమర్ల అభిమానాన్ని మరింత వేగంగా పొందుతామనడంలో తమకు అపారమైన నమ్మకంమందని తెలియజేసారు. అన్ని ఆదాయ వర్గాలకూ అందుబాటు ధరలలో నాణ్యమైన సంప్రదాయ వస్త్రాలనూ అలానే మోడ్రన్ ఫ్యాషన్లనందించడంలో మరింత ముందుటామని అదే తమ విజయరహస్యమని తెలియజేసారు. ప్రారంభోత్సవ మరియు దసరా దీపావళి వేడుకల సందర్భంగా అన్ని రకాల వస్త్రాలపై 51% వరకు తగ్గింపు మరియు ప్రతి రూ. 1000 వస్త్రాల కొనుగోలుపై ఒక కూపన్, లక్కీడ్రా మరియు బంపర్ డ్రా లో ప్రతి రోజూ బంగారం గెలుపొందవచ్చు అని అన్నారు.

# ఘనంగా సమాజ్ వాది పార్టీ ఆవిర్భావ దినోత్సవం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నమాజ్ వాది పార్టీ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం జుబ్లీహిల్స్ లో ఘనంగా జరిగాయి. గ్రేటర్ హైదరాబాద్ సమాజ్ వాది పార్టీ నేత దండు బోయిన నిత్య కళ్యాణ్ యాదవ్ ఆధ్వర్యంలో జుబ్లీహిల్స్ డివిజన్‌లోని జుబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5 దుర్గా భవాని నగర్ బస్తీలో పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ యాదవ్ మాట్లాడుతూ సమాజ్ వాది పార్టీ ఆవిర్భావ దినోత్సవ తో పాటు దసరా పండుగ నేపథ్యంలో పేదల మధ్య వేడుకలు జరుపుకోవాలని ఉద్దేశంతో తాము పేద మహిళలకు చీరలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ లో వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేస్తామని తెలంగాణ లో రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తామని ఆయన అన్నారు. త్వరలోనే నగరా వ్యాప్తంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. మొన్నటి పార్లమెంటు ఎలక్షన్స్ లో ఉత్తరప్రదేశ్లో సమాజ్ వాదీ పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఏ విధంగా అయితే విజయదుందిబి మోగించారు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అదే తరహాలో విజయాన్ని నమోదు చేసి సీఎంగా అఖిలేష్ యాదవ్ ప్రమాణస్వీకారం చేస్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బస్తీలోని 300 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తెలంగాణ మాదిగ దండోరా ఫౌండర్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు, బస్తీ నేత శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిప్టో కరెన్సీ కేసులో నిర్మల్ ఉపాధ్యాయులకు హైకోర్టు బెయిల్ మంజూరు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : క్రిప్టో కరెన్సీ పేరిట నిర్మల్ పోలీసులు ప్రభుత్వ ఉపాధ్యాయులపై సుమోటోగా నమోదు చేసిన కేసులో , గత 30 రోజులుగా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న వీరికి గురువారం హైకోర్టు బెయిల్ మంజూరు చేసిందని హైకోర్టు న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూనియర్ న్యాయవాదులు బి రాజేశ్వరి, ఎం హేమలత, డి సునీత యాదవ్, సిహెచ్ సువర్ణ, బి విజయదుర్గలతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు క్రిప్టో కరెన్సీ ని ఎవరైనా ప్రభుత్వానికి 30% టాక్స్ చెల్లించి లీగలుగా కొనుక్కోవచ్చని చెప్పిందన్నారు. ఉపాధ్యాయులు అక్రమంగా క్రిప్టో కరెన్సీ కొన్నారన్న విషయంలో గత 30 రోజులుగా ఏ ఒక్కరూ నిర్మల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనందున వీరికి బెయిల్ మంజూరు చేస్తున్నట్లు కోర్టు తెలిపిందని చెప్పారు. కోర్టు దృష్టిలో ఈ ఐదుగురు ఉపాధ్యాయులు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఏరకంగా పాల్గొనలేదని కేసును విచారించిన న్యాయవాదులు స్పష్టంగా తెలిపారని వెల్లడించారు. ఇది కేవలం పోలీసులు సుమోటోగా నమోదు చేసిన కేసు మాత్రమేనని తెలిపారు. కనుక వీరికి బెయిల్ మంజూరు చేసినట్లు హైకోర్టు న్యాయమూర్తులు గురువారం స్పష్టం చేశారని న్యాయవాది హబీబ్ సుల్తాన్ అలీ స్పష్టం చేశారు.

# బతుకమ్మ కవిత్వం



ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రపంచమంతా బతుకమ్మ పండుగ తెలుసుకునేట్టుగా ఆట, పాటలతో విశ్వవ్యాప్తమైంది మన మన బతుకమ్మ పండుగ అని తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కవయిత్రుల సమ్మేళనం సభలో ప్రసంగిస్తూ ఆచార్య అలేఖ్య పంజాల అన్నారు.తెలంగాణ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి మెయిన్ హాలులో బతుకమ్మ పండుగ సందర్భంగా కవయిత్రులతో కవి సమ్మేళనం నిర్వహించారు. దీనికి తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ఆచార్య అలేఖ్య పుంజాల ముఖ్యఅతిథిగా హాజరై తొమ్మిది రోజులు జరిపే ఈ బతుకమ్మ పండుగ వల్ల ఆటపాటలతో ప్రసాదాలు పంచుకొని తినడంతో స్త్రీల మధ్య చక్కటి స్నేహం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమాన్ని రూపొందించిన అకాడమీ కార్యదర్శి బాలాచారి అధ్యక్షోపన్యాసం చేస్తూ తెలంగాణకే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ పండుగ అని, తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కావడానికి మన బతుకమ్మ పండుగ క్రియాశీలకమైన పాత్ర పోషించిందని అన్నారు. తెలంగాణ సంస్కృతికి నిలువుటద్దమైన బతుకమ్మ పండుగ వైశిష్ట్యాన్ని వివరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. అనంతరం సుమారు 50 మంది కవయిత్రులతో బతుకమ్మపై కవి సమ్మేళనం జరిగింది. ఈ కవి సమ్మేళనంలో నెల్లుట్ల రమాదేవి, డాక్టర్ తిరునగరి దేవకీదేవి, డాక్టర్ బండారు సుజాత శేఖర్, డాక్టర్ సంధ్యా విప్లవ్, డి కమల, బండారు విజయ, పోతన జ్యోతి, రావూరి వనజ, రాధా, ఝాన్సీ ముడుంబయ్ మొదలైన కవయిత్రులు పాల్గొని తమ కవితల్ని, పాటలను వినిపించారు. స్టేజి పైన బతుకమ్మలతో పాటలు పాడుతూ నృత్యం చేశారు.

# ఘనంగా దేవీశరన్నవ రాత్రి ఉత్సవాలు...





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి పట్టణ పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారు. పలు ప్రాంతాల్లో ఆకర్షణీయంగా మండపం ఏర్పాటు చేసి దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. పలువు రు భక్తులు తమ ఇళ్ళలలోనే అమ్మవారి మందిరంలో పూజాకార్యక్రమాలను నిర్వహిం చారు. మౌలాలి డివిజన్ పరిధిలోని సాయి నాథాపురం సమీపంలో గల ప్రగతి నగర్ లో ఆ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బత్తిని సంపత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తు న్నారు. అమ్మవారు ఒక్కోరోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. మొదటి రోజు గురువారం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజున అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శుక్రవారం గాయత్రీదేవీ అవతరణ లో అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో బత్తిని సంపత్ కుమార్ గౌడ్ దంపతులతో పాటువారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాలనీ ప్రజలు పాల్గొని మాత ఆశీస్సులు తీసుకున్నారు. ప్రతి ఏటా దసరా పండుగసందర్భంగా తమ నివాసంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని, గత ఐదు సంవత్సరాలుగా వరుసగా దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. శుక్రవారం అమ్మవారి పూజకు కాలనీ వాసులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు హజరై, తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రు లయ్యారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ గావించినట్లు కార్యక్రమ నిర్వాహకులు బత్తిని సంపత్ కుమార్ గౌడ్ తెలిపారు.

# వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంట, న్యూనల్లకుంట, గోల్నాక తదితర ప్రాంతాలలోని అమ్మవారి దేవాలయాలతో పాటు ప్రత్యే కంగా అలంకరించిన మండ పాలలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం శంకర మఠంలో కొలువైన శ్రీ శారదాంబ భక్తులకు మహేశ్వరిగా దర్శనమిచ్చారు. శంకరమఠంలో పలు విశేష పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా నల్లకుంట ఇన్స్పెక్టర్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.శనివారం శారదాంబ కౌమారీ అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని శంకరమఠం బ్రాంచ్ హెడ్ కృష్ణారావు మేజర్ న్యూస్ కు తెలిపారు.నర్సింహ్మబస్తిలోని పోచమ్మ ఆలయంలో అమ్మవారిని గాయత్రి దేవి గా అలంకరించి పలు ప్రత్యేక పూజలు జరిపారు.

# సిఎం ఏడు గ్యారంటీలు ఎక్కడ : పివిఆర్



సైఫాబాద్/ మేజర్ న్యూస్ : ఏడు గ్యారంటీలతో అధికారం లోకి వొచ్చిన రేవంత్ రెడ్డి పరిపాలన వైపు ద్రుష్టి సారించకుండా పేదల ఇళ్ళు కూల్చడమే లక్ష్యం గా పాలన కొనసాగిస్తున్నారని భారత జాతీయ లోక్ దళ్, పార్టీ. జాతీయ కార్యదర్శి,తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి ఏడు గ్యారెంటీల అమలు చేయ కుండా, సుమారు 3వందల రోజుల పాలనలో అయన ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడమే సరిపోయిందని ఎద్దేవాచేశారు. హైడ్రా పేరుతో పేదల గూళ్లు కూలగొట్టి వినోదాన్ని అనుభవిస్తున్నారని విమర్శించారు. రైతు ఋణ మాఫీ అరకోర చేసిన రేవంత్ రెడ్డి చేతులు దులుపుకున్నారని, మాఫ్ పూర్తిగా అయ్యిందనే ముఖ్యమంత్రి ఊహిస్తున్నారని చురక అంటించారు. సమస్య లపై ప్రజల ద్రుష్టిమరల్చడా నికి మంత్రులతోఇతరులపై అబాండా లు వేయిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని ప్రపంచ బ్యాంకు కు తాళట్టు పెట్టడానికి రేవంత్ సర్కార్ ప్రయత్నం చేస్తోందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలనే కొత్త పేర్లతో చాలామనిలోకి తీసుకోస్తూ న్నారని ఆరోపించారు.

# ఎన్నికల్లో పెరుగుతున్న కన్సల్టెన్సీల ప్రభావం

## గీతం చర్చాగోష్ఠిలో వక్తల అభిప్రాయం

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : మన దేశ ఎన్నికల ప్రచారంలో రాజకీయ కన్సల్టెన్సీల ప్రభావం క్రమంగా పెరుగుతూనే ఉందని ప్రముఖ విద్యావేత్తలు,పరిశోధకులు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ భారతదేశంలో ఎన్నికల ప్రచారాలు పెరుగుతున్న రాజకీయ సలహాదారుల పాత్ర అనే అంశంపై శుక్రవారం ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ కైలాష్ కున్ని క్రిష్ణన్, లైడెన్ లోని రాయల్ నెదర్లాండ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ అండ్ కరీబియన్ స్టడీస్ లో రీసెర్చ్ ఫెలో డాక్టర్ విఘ్నేష్ కార్తీక్ కేఆర్ వంటి ప్రముఖ వక్తలు పాల్గొన్నారు.





భారతదేశ ఎన్నికల దృశ్యంలో రాజకీయ కన్సల్టెన్సీల పాత్ర పెరగడంపై డాక్టర్ విఘ్నేష్ ప్రధానంగా ప్రసంగించారు. ఈ కన్సల్టెన్సీలు వ్యూహాత్మక వనరుల కేటాయింపు, ఉపన్యాస మెళకువలు,సిబ్బంది నిర్వహణ ద్వారా పార్టీలకు అధికారం ఇస్తాయని, పొలిటికల్ ఎడ్జ్ (2014) వంటి మార్గదర్శకుల నుంచి నేషన్ విత్ నమో (2023-24)వంటి సైద్ధాంతిక కన్సల్టెన్సీలు గా మారడాన్ని విఘ్నేష్ ఉటంకించారు. ఈ మార్పు కు దారితీసే ముఖ్య కారకాలు- మనదేశ అధిక జనాభా,లోతైన ప్రజాస్వామ్యీకరణ, పెరిగిన సాంకేతికత వినియోగం,సగం మంది మాత్రమే తిరిగి ఎన్నికవడంగా ఆయన పేర్కొన్నారు. భారతదేశ ఎన్నికల ఖర్చులు ఇప్పుడు అమెరికాకు పోటీగా ఉన్నాయని, స్థిరమైన అభివృద్ధి కార్యక్రమాలు పార్టీలకు ప్రధాన ఆందోళనగా ఉద్భవించాయని అన్నారు. భారత రాజకీయ పార్టీలను కేంద్రీకృత ఎన్నికల యంత్రాలుగా మార్చడం గురించి ప్రొఫెసర్ కైలాష్ కున్ని విశదీకరించారు. వాటిని బలహీనంగా వ్యవస్థీకృత తంగా, అతిగా కేంద్రీకరించబడినవిగా ఆయన అభివర్ణించారు. 1989 నుండి రెండు పార్టీల పోటీ నుంచి మూడవ పార్టీ వ్యవస్థ ఆవిర్భావాలను ప్రస్తావించారు. అనేక రాజకీయ పార్టీలు ఇప్పుడు వారి సంస్థాగత నిర్మాణాలు,సిద్ధాంతాలలో చాలా సారూప్యతను కలిగి ఉన్నాయన్నారు. బయటి నిధుల వనరులపై ఎక్కువగా ఆధారపడే రాజకీయ నాయకుల జవాబుదారీతనం గురించి ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలు, పార్టీ సభ్యుల పాల్గొనే విధానాలను ఎలా ప్రభావితం చేస్తుందో ప్రొఫెసర్ కైలాష్ వివరించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థుల ఎంపిక పరిణామ స్వభావాన్ని కూడా ప్రస్తావించారు. పార్టీ నాయకత్వం తరచుగా స్వయంగా ఎన్నికల ఖర్చును భరించగల అభ్యర్థులకు ప్రాధాన్యమిస్తోందన్నారు. రాజకీయ పార్టీలలో ప్రజాస్వామ్యం, జవాబుదారీతనంపై ఈ మార్పుల ప్రభావం గురించి ఆలోచించవలసిందిగా హాజరైన వారిని ఆలోచింపజేయడం ద్వారా ప్రొఫెసర్ కైలాష్ తన ప్రసంగాన్ని ముగించారు. ఇద్దరు వక్తలూ పలువురు విద్యార్థులు, అధ్యాపకులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు.కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ మయాంక్ మిశ్రా అతిథులను స్వాగతించగా, నిర్వాహకుడు డాక్టర్ సురేష్ కుమార్ దిగుమర్తి వందన సమర్పణ చేశారు.

# స్పందన హత్యా కేసును ఛేదించిన పోలీసులు

- మాజీ ప్రియుడే హత్య చేశాడు.
- వివరాలను వెల్లడించిన ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ దీప్తి శ్రీనగర్ లోని సాఫ్ట్వేర్ ఇంజనీర్ హత్య కేసును పోలీసులు ఛేదించారు. స్పందన మాజీ ప్రియుడే హత్య చేసినట్లు తెలిందింది. మియాపూర్ సీబీఆర్ ఎస్టేట్లో స్పందన హత్యకు గురైన తర్వాత సీసీటీ వుటేజ్ ఆధారంగా మర్డర్ చేసింది మందల మనోజ్ కుమార్ (బాలు) గుర్తించారు.కేసుకు సంబదించిన వివరాలను ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. స్పందనకు వారణాసితో 2022లో వివాహమైంది, అయితే విభేదాల కారణంగా దంపతులు విడివిడిగా జీవిస్తున్నారు. హత్య జరిగిన రోజు నమ్రత ఎప్పటిలాగే పాఠశాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చింది. తలుపులు తాళం వేసి ఉండటాన్ని గమనించి, స్పందనకు కాల్ చేసింది. తన కుమార్తె నుండి ఎలాంటి రెస్పాన్స్ రాకపోవడంతో ఆందోళన చెందిన నమ్రత ఇరుగుపొరుగు వారిని అప్రమత్తం చేసింది. వారు తలుపులు బద్దలు కొట్టి చూడగా, లోపల స్పందన మృతదేహాన్ని ఆమె పడకగదిలో కనుగొన్నారు. స్పందన తల, ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి.పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురు అనుమానితులను విచారించారు. సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్ రికార్డుల ఆధారంగా నిందితుడిని మండల మనోజ్ కుమార్ ని పట్టుకున్నారు. అతను ఒక ప్రైవేట్ కంపెనీలో స్పందన సహోద్యోగిగా పని చేసాడని తెలుస్తోంది.తన భర్త నుండి దూరంగా జీవిస్తున్న స్పందనపై మనోజ్ ఫీలింగ్స్ ను పెంచుకున్నాడు. స్పందన అతడి ప్రేమను తిరస్కరించిన తర్వాత, ఆమెపై పగ పెంచుకున్నాడు. హత్య జరిగిన రోజున, మనోజ్ స్పందన అపార్ట్మెంట్లోకి చొరబడి స్క్రూడ్రైవర్, బండరాయితో దాడి చేసి అక్కడికక్కడే చంపేశాడు. మియాపూర్ పోలీసులు మనోజ్ను అరెస్ట్ చేసి, అతనిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.





## తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, నూతన కార్యవర్గం ఎన్నిక



హైదరాబాద్,మేజర్ న్యూస్( సిటీ బ్యూరో): తెలంగాణ కేంద్ర గెజిటెడ్ అధికారుల సంఘం ఆదేశానుసారం తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక కొరకు సెప్టెంబర్ 23న నోటిఫికేషన్ విడుదల చేశారు. శుక్రవారం ప్రధాన ఎన్నికల అధికారి శ్యామ్, ఉప ఎన్నికల అధికారి డాక్టర్ రామారావు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.ఈ ఎన్నికలలో క్రింద పేర్కొనబడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా కె. శ్రీనివాసులు, అసోసియేట్ అధ్య క్షుడు ఎస్ రామాం జనేయులు, జనరల్ సెక్రెటరీ సునీల్ రాజ్ , కోశాధికారి నామాల శ్రీనివాస్, ఇతర కార్యవర్గ సభ్యు లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఎన్నికైన సభ్యులకు ధ్రువపత్రా లను అందజేయడం జరిగినది.అనంతరం ప్రమాణ స్వీకారం చేయించనైనది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కే .శ్రీనివాసులు మాట్లాడుతూ, సంఘంలోని ప్రతి సభ్యుడు వారి వారి సమస్యలను నేరుగా మా దృష్టికి తెచ్చినట్లయితే, సమస్యలను సంబంధిత పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నం దుకు సభ్యులకు, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞ తలు తెలిపారు. కేంద్ర సంఘం ఆదేశాల మేరకు సమస్యలపై పోరాటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఉద్యోగుల న్యాయమైన హక్కుల గురించి పోరాడేందుకు ఎల్లప్పుడూ అందుబాటు లో ఉంటామని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ఉద్యోగస్తుల న్యాయమైన కోరికలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామనితెలిపారు. జిల్లాల వారీగా సంఘాలను బలోపేతం చేసి ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుదాం అని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కలిముద్దీన్ హైమద్, రంగారెడ్డి జిల్లా టిజిఓ అధ్యక్షుడు రామారావు, సిద్దిపేట జిల్లా టిజిఓ అధ్యక్షులు శ్రీరామ్ రెడ్డి రాష్ట్రంలో వివిధ జిల్లాలలో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ గజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ శంకర్ నాయక్‌ను పరామర్శించిన ఎమెల్సీ శంభీపూర్ రాజు



దుందిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ తల్లి కొర్ర లక్ష్మీ భాయి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు శుక్రవారం వారి నివాసానికి వెళ్ళి లక్ష్మి బాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభుతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్లు ఆగం రాజు, బాలాజీ నాయక్, 125 డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ మోహన్ నాయక్, వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, సంజీవ్, వినోద్, ప్రవీణ్ నాయక్, హనుమంత్ నాయక్, కుమార్ నాయక్, దశరథ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబురాలు



హయత్ నగర్ మేజర్ న్యూస్ ,,హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం సీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మహిళా సిబ్బంది పాల్గొని బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమంలో ఉమెన్ ఫోర్స్ ఆది వెంకటలక్ష్మి, గోదావరమ్మ, నాగమణి, స్వర్ణ, చందన, మమత, కుమారీ తదితరులు పాల్గొన్నారు.

## ఫౌంటెన్ ఉపయోగించండి సారూ...!!



రవీంద్రభారతిలో ఉన్న ఫౌంటెన్ నిరుపయోగంగా ఉంది. పర్యాటక ప్రాంతమే గాక జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందిన రవీంద్రభారతిలో తరచూ కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తరచూ సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్రమంత్రులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో క్రమంతప్పకా హాజరవుతున్నారు. ప్రభుత్వం తరఫునా కూడా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రవీంద్రభారతికి ఎంతో శోభాయమానంగా ఉంటే ఫౌంటెన్‌ను ఏ సందర్భంలోనూ ఉపయోగించకపోవడం విస్మయం కల్గిస్తుంది. రవీంద్రభారతి సందర్శకులు ఫౌంటెన్ పనిచేసేలా చూడాలని ప్రభుత్వాన్ని,రవీంద్రభారతి నిర్వాహకులను కోరుతున్నారు. -ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన కార్పోరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ శుక్రవారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. డివిజన్ డెవలప్మెంట్ కార్యాలయంలో రామ్ కోటి ప్రాంతంలో నివసిస్తున్న ఏ సుకన్యకు రూ. 1,80,000 చెక్కును కార్పొరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ మహేష్ కుమార్, జె ఆర్ సందీప్, ఆదర్శ ,జగదీష్, హితేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రాంప్టన్ అమియో ప్రో మిక్సర్ గ్రైండర్‌తో గ్రైండింగ్ యొక్క అనుభవం, సౌలభ్యం




హైదరాబాద్, మేజర్‌న్యూస్: కన్స్యూమర్ డ్యూరబుల్ ఇండస్ట్రీలో భారతదేశ అగ్రగామి సంస్థ అయిన క్రాం ప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రి కల్స్ లిమిటెడ్ తన సీక్రెట్ ఆఫ్ ఫైన్ టేస్ట్ నిబద్ధతలో భాగంగా ఇటీవల అమియో ప్రో మిక్సర్ గ్రైండర్‌ను ఆవిష్కరిం చడంతో పాటు కిచెన్ అప్లయన్స్ పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. సమర్థత, సౌలభ్యం కోసం రూపొందించబడినఅమియో ప్రో మిక్సర్ గ్రైండర్ ప్రతి వంటగదికి ఒక నిర్దిష్ట ఉపకరణం. ఆహారాన్ని వండేటప్పుడు అత్యుత్తమ గ్రైండింగ్ అందించడంతో పాటుగా మీ సమయం, శక్తిని ఏకకాలంలో ఆదా చేయడం వంటి రోజువారీ హడావుడిని తగ్గించడానికి ఇది రూపొందించబడింది. బిజీ షెడ్యూల్స్, అవసరాలతో కూడిన జీవనశైలి మరింత ప్రబలంగా మారడంతో, పనులను సులభతరం చేసే, సమయాన్ని ఆదా చేసే ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోంది. మీరు అమియో ప్రో మిక్సర్ గ్రైండర్‌తో సువాసనగల మసాలా దినుసులను తయారు చేసినా లేదా అతిథుల కోసం వేగంగా భోజనాన్ని సిద్ధం చేసినా, మీరు మీ వంట అనుభవాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఈ క్రింది ఫీచర్‌లను కలిగి ఉన్నందున సులభంగా రుచికరమైన వంటకాలను తయారుచేయవచ్చు.

750 టర్బో పవర్‌ఫుల్ మోటార్: అమియో ప్రో మిక్సర్ గ్రైండర్ శక్తివంతమైన టర్బో పవర్‌ట్రాన్ మోటార్‌తో రూపొందించబడింది, ఇది అత్యుత్తమమైన 22,000 వద్ద అనేక రకాల పదార్థాలను గ్రైండ్ చేయగలదు. మాక్సి గ్రైండ్ టెక్నాలజీ:మాక్సి గ్రైండ్ టెక్నాలజీ వేగవంతమైన, మరింత కచ్చితమైన ఫలితాలను నిర్ధారిస్తుంది. ఈ ఉత్పాదనలోని పదునైన, తేలికపాటి బ్లేడ్లు గ్రౌండింగ్ ప్రక్రియను పెంచడానికి సహాయపడతాయి. 60 నిమిషాల నిరంతర గ్రైడింగ్, అద్భుతమైన రీతిలో60 నిమిషాల నిరంతర గ్రైండింగ్ శక్తితో, అమియో ప్రో మిక్సర్ గ్రైండర్ సమర్థవంతమైన, నమ్మదగిన పనితీరును నిర్ధారిస్తుంది. వైడ్ మౌత్ జార్స్: ఇది సులభంగా నింపడం, శుభ్రపరచడం కోసం వైడ్ మౌత్ జార్స్‌తో వస్తుంది, ఆహారాన్ని త్వరగా, రుచికరమైనదిగా చేస్తుంది. సులభమైన నిర్వహణ: దీన్ని శుభ్రపరచడం, ఉపయోగించడం, భద్రపర్చడం సులభం, ఇది బిజీగా ఉండే జీవనశైలికి ఆదర్శవంతమైన ఎంపిక. వారంటీ: మోటార్‌పై 5 సంవత్సరాలు, ఉత్పాదనపై 2 సంవత్సరాల వారంటీని క్రాంప్టన్ అందిస్తుంది.

కంపెనీ కొత్తగా ప్రారంభించిన ఉత్పత్తి గురించి, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ స్మాల్ డొమెస్టిక్ అప్లియెన్సెస్ పీఎల్ హెడ్ కేతన్ చౌదరి మాట్లాడుతూ, క్రాంప్టన్‌లో, పనితీరు, సౌలభ్యాన్ని అందించే గృఎహోపకరణాల ద్వారా సీక్రెట్ ఆఫ్ ఫైన్ టేస్ట్ అందించడమే మా నిబద్ధత. కొత్తగా ప్రారంభించిన అమియో ప్రో మిక్సర్ గ్రైండర్ ద్వారా మేం మా వినియోగదారులకు రోజువారీ వంట అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాం.వంటగదిలో మీ ఆహార తయారీ పనిని సులభతరం చేసే అనేక రకాల పదార్థాల కోసం సులభంగా చక్కగా గ్రైండింగ్ చేయడానికి వీలు కల్పిస్తూ ఇది సమయాన్ని ఆదా చేస్తుంది అని అన్నారు.ఉత్పాదన ధర :అమియో ప్రో 4 జార్ రూ. 7100, అమియో ప్రో 3 జార్ రూ. 6,600. అన్ని క్రాంప్టన్‌అధీకృఎత రిటైల్ అవుట్‌లెట్‌లు, ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉంది.

క్రాంప్టన్ గురించి:85 సంవత్సరాలకు పైగా బ్రాండ్ వారసత్వంతో, క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఫ్యాన్లు, రెసిడెన్షియల్ పంపుల విభాగంలో భారతదేశ మార్కెట్ లీడర్. సంవత్సరాలుగా, సంస్థ ఆధునిక వినియోగదారులకు వినూత్న ఉత్పత్తుల శ్రేణిని అందించడానికి నిరంతరం కృఎషి చేస్తోంది.ఇందులో అత్యుత్తమ నాణ్యత, అధిక-పనితీరు ఫ్యాన్‌లు, పంపులు, లైటింగ్ సొల్యూషన్స్, వాటర్ హీటర్లు; ఎయిర్ కూలర్లు; మిక్సర్ గ్రైండర్లు, ఎయిర్ ఫ్రయ్యర్లు, ఓటీజీ, ఎలక్ట్రిక్ కెటిల్స్ మొదలైన చిన్న వంటగది ఉపకరణాలు, అలాగే ఐరన్‌లు, అంతర్నిర్మిత వంటగది ఉపకరణాలు వంటి ఇతర గృఎహోపకరణాలు లాంటివి ఉన్నాయి.వినియోగదారుల అవసరాలను బాగా అర్థం చేసుకోవడం, తీర్చడం మాత్రమే కాకుండా, శక్తి సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడేందుకు గాను కంపెనీ బ్రాండ్ మరియు ఇన్నోవేషన్‌లలో కూడా పెట్టుబడి పెట్టింది. వినియోగదారు వ్యాపారం తన వినియోగదారులకు విస్తృఎత సేవా నెట్‌వర్క్, పటిష్టమైన విక్రయానంతర సేవలను అందిస్తూ దేశవ్యాప్తంగా బలమైన డీలర్ బేస్ ద్వారా బాగా స్థిరపడిన, వ్యవస్థీకృఎత పంపిణీ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది.

సంస్థ స్థిరమైన దృఎష్టి, డ్రైవ్ అనేది శక్తి-సమర్థవంతమైన ఉత్పత్తులను అభివృఎద్ధి చేయడంలో సహాయపడింది. ఈ ప్రయత్నాలు అనేక గుర్తింపులు, అవార్డులను కూడా పొందాయి. విద్యుత్ శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీసంస్థను మూడు ప్రతిష్టాత్మక నేషనల్ ఎనర్జీ కన్స్యూమర్ అవార్డ్స ()తో సత్కరించింది. ఇటీవలి అవార్డునుకంపెనీ స్టోరేజ్ వాటర్ హీటర్కు గాను గౌరవనీయ భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము 2023 సంవత్సరంలో బహుకరించారు. 2019లోకూడా ఈబ్రాండ్ రెండు విభాగాలలో అవార్డును గెలుచుకుంది: సీలింగ్ ఫ్యాన్స్, ఎల్‌ఈడీ బల్బులు.

అంతేగాకుండాఇది డెలాయిట్ ప్రైవేట్ ద్వారా 2022లో భారతదేశవు అత్యుత్తమ నిర్వహణ కంపెనీలలో ఒకటిగా గుర్తింపు పొందింది. డన్ బ్రాడ్‌స్ట్రీట్ ఇండియాచే 'భారతదేశటాప్ 500 కంపెనీలు2022'లో జాబితా చేయబడింది. డబ్ల్యూపీపీమరియు కాంతర్ 2020లో విడుదల చేసిన అత్యంత విలువైన భారతీయ బ్రాండ్‌ల జాబితాలో బ్రాండ్ టాప్ 75లో కూడా కంపెనీ ఫీచర్ చేయబడింది. అంతేకాకుండా, కన్స్యూమర్ ఎలక్ట్రికల్ విభాగంలో హెరాల్డ్ గ్లోబల్ మరియు ఆసియా ద్వారా క్రాంప్టన్ 2021 దశాబ్దపు బ్రాండ్‌గా కూడా గుర్తించబడింది.

# మహాలక్ష్మి అవతారంలో కనకదుర్గమ్మ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ లోని వెలసినటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రెండవ రోజు దుర్గమ్మవారు శ్రీ మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త శ్రీ తేజ శ్రీనివాస్ రెడ్డి సతీసమేతంగా ఆలయానికి విచ్చేసి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

# రేపు 'రాగానాట్యాలయ' శక్తి పురస్కారాలు ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : రాగానాట్యాలయ డైరెక్టర్ రాగరంజని ఆధ్వర్యంలో 'శక్తి పురస్కారాలను' ప్రదానం చేస్తున్నారు. ఆదివారం అక్టోబర్ 6న త్యాగరాయగానసభలో నిర్వహి స్తు న్నారు. ప్రముఖ కథక్ నాట్యాచార్యులు డా.అంజుబాబు ముఖ్యఅతిథిగా హాజరవు తున్నారు. డా.శంకర్ రామిశెట్టి (పూర్వ అసిస్టెంట్ కమిషినర్ కేవీఎస్), శంకర్ రామన్(డైరెక్టర్ ఆఫ్ ఇమ్మాయం ఆర్ట్స్ ఆఫ్ మ్యూజిక్) ,అనిల్ తబలా మాస్టర్‌లు అతిథులుగా పాల్గొంటున్నారు. కీర్తన, యశస్వి కార్యక్రమ కోఆర్డినేటర్స్‌గా వ్యవహరిస్తున్నారు.దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు రాగానాట్యాలయం 14వ కార్యక్రమం ఇది. సంస్థ బాలల నృత్యం , సంగీత కార్యక్రమంగా ఈ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. బాలలకు శక్తిపురస్కారాలను ప్రదానం చేస్తున్నారు.పేరెంట్స్ సహకారం, దైవం ఆశీస్సులతో ఈ కార్యక్రమం జయప్రదం కావాలని డైరెక్టర్ రాగరంజని ఆకాంక్షించారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కాప్రా,మేజర్ న్యూస్..విద్యుత్ మరమత్తుల కారణంగా శనివారం 11కెవి కృఎష్ణానగర్ ఫీడర్ పరిధిలోని హెచ్ బికాలనీ పరిధిలోని కృఎష్ణానగర్ కాలనీ పూర్తిప్రాంతం,మంగవురం కాలనీ పార్ట్ లో మద్యాహ్నం 1.30నుండి 2.00వరకు,11కెవి కైలాసగిరి ఫీడర్ పరిధిలోని కైలాసగిరి,మంగవురం కాలనీ,నవోదయనగర్,రాజీవ్ నగర్,భక్షిగూడ,హెచ్ బికాలనీ పేస్-1,ఎంఐజి,ఎల్ఐజి,ఈడబ్ల్యూఎస్,ఇందిరానగర్ పేస్-1,లక్ష్మీనగర్ కాలనీ పార్ట్ లలో ఉదయం 11.30నుండి12.00వరకు,11కెవి వెంకటేశ్వరనగర్ ఫీడర్ పరిధిలోని వెంకటేశ్వరనగర్,హెచ్ బికాలనీపేస్- 2,ఎంఐజి,ఈడబ్ల్యూఎస్,ఇందిరానగర్,లక్ష్మీనగర్,జెబిగార్డెన్ వెనుక ప్రాంతంలో మద్యాహ్నం 3.00నుండి 4.30వరకు విధ్యుత్ సరఫరా ను నిలిపివేస్తున్నట్లు ఆపరేషన్ ఎఈ వెంకట్ రెడ్డి తెలిపారు.

# సుందర్ గార్డెన్‌లో వస్త్ర ప్రియులను ఆకట్టుకుంటున్న చేనేత వస్త్రాలు, హాండీక్రాఫ్ట్ వస్తువులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశ సంస్కృతి సంప్రదాయాలకు కొలువైన చేనేత వస్త్రాలు, హాండీక్రాఫ్ట్ వస్తువుల పట్ల వస్త్ర ప్రియులకు ఆదరణ రోజు రోజుకు పెరుగుతుంది. అందానికి, హుందాత నం ఉట్టి పడే విధంగా ఆకర్షణీయంగా ఉండే చేనేత వస్త్రాలు అంటే ఇష్టపడని వారు ఉండరు. అలాంటి అపురూప మైన, నాణ్యమైన చేనేత వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్ వస్తువులు నేడు మన మణికొండ షిరిడి సాయినగర్ కాలనీ లోని సందర్‌గార్డెన్ లో వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. చేనేత కళాకారులే స్వయంగా నేసి అమ్మకాలు చేస్తుండడంతో నాణ్యమైన వస్త్రాలు ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందనున్నాయి. మణికొండ షిరిడి సాయి నగర్‌లోని సుందర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్‌లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళాలో మంగళగిరి, ఉప్పాద, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, ఖాదీ మెటీరియల్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర మరెన్నో ఆకర్షణీయమైన వస్తువులు ఎగ్జిబిషన్‌లో కొలువు దీరాయని, ఉత్పత్తి ధరలకే వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు




తెలిపారు. చేనేత వస్త్రాలను ఆదరించి నేత కార్మికులకు పని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకోం చేనేత వస్త్రాలను ఆదరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



కాప్రా,మేజర్ న్యూస్..మీర్ పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ షిరిడి సాయిబాబా ఆలయ సముదాయంలో ఉన్న కనకదుర్గమాతను శుక్రవారం స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,మాజీ కార్పోరేటర్ శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేజ్-1 గ్రౌండ్ లో కమ్యూనిటి హాల్ కోసం నూతనంగా నిర్మించిన వాచ్ మెన్ రూమ్ ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బేటి పాండు,ప్రతాపరెడ్డి,ప్రసాద్,సికిందర్ రెడ్డి,దేవేందర్ ,బిఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి,నవీన్ గౌడ్,చారి,బాలయ్యగౌడ్,దండెం నరేందర్,పూసరమేష్, నిసార్ అహ్మద్ గోరిలు పాల్గోన్నారు.

# శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయంలో ఘనంగా శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు

## బాలత్రిపుర సందరీ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ దేవి ఆలయంలో శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మ వారు గులాబీ రంగు చీరలో శ్రీ బాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో శ్రీ దేవీ శరన్నవరాతోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయని, భక్తులు విశేషంగా హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆలయంలో ప్రతి అమావాస్య రోజు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

# జర్నలిస్టులు ఆందోళ చెందవద్దు : మామిడి సోమయ్య





కొంపల్లి మేజర్ న్యూస్ : గత తొమ్మిదిన్నరేండ్లు బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవిచూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని, ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి, తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. శుక్రవారం సూరారంలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృఎతస్థాయి సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడ సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కె సలీమా, తన్నీరు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని, లేదంటే అధికారులు, జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన బాధ్యతలను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు ఛైర్మన్ కు అప్పగించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలను పరిగణలోకి తీసుకోవాలని, సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ, మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కార్యదర్శి పి.శంకర్, సీనియర్ జర్నలిస్టులు జగదీశ్వర్, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## తన కుమార్తె మర్రి శ్రేయారెడ్డి వివాహానికి రావాలని ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 27 వ తారీఖున తన ఏకైక కూతురు మర్రి శ్రేయారెడ్డి, ఆదిత్య రెడ్డి ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆయన, తన సతీమణి మర్రి మమతరెడ్డి, మామ, మాజీ మంత్రివర్యులు మల్లారెడ్డి తో వెళ్ళి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ను కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# మహంకాళి పరిధిలోని దేవి మండపాల తనిఖీ



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహంకాళి ఏసీపీ సర్దార్ సింగ్, ఇన్స్పెక్టర్ పరశురాం మహంకాళి పరిధిలోని అన్ని దేవి మండపాల్ని సందర్శించి నిర్వాహకులు ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు, మండపాల భద్రతకు సంబంధించిన ప్రాథమిక అవసరాల గురించి నిర్వాహకులకు అవగాహన కల్పించారు. ఈ నవరాత్రి రోజుల్లో డీజే మ్యూజిక్ లేదా ఫైర్ క్రాకర్స్ ఉపయోగించవద్దని వారు ఆదేశించారు. అగ్నిమాపక యంత్రాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను కోరడంతో పాటు భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు.

# నాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం

## వావ్ కలర్స్ ప్రారంభోత్సవంలో ఎంపి ఈటల రాజేందర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనాణ్యత, నమ్మకంతో మంచి వ్యాపారం సాగుతుందని ఆ దిశగా వ్యాపారులు దృష్టి సారించి వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు అందించి వారి మన్ననలు పొందాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ సూచించారు. యువత స్వయం ఉపాదితో ఉన్నతులుగా ఎదగాలని తద్వారా పది మందికి ఉపాది కల్పింది ఉత్తమ వ్యాపారాలుగా రాణించాలని ఆకాంక్షించారు. వనస్థలిపురం రెడ్ ట్యాంక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వావ్ కలర్స్ వుమెన్ క్లాత్ షో రూమ్‌ను స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఎంపి ఈటెల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన షో రూమ్‌ను పరిశీలించి మహిళల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వస్త్రాలు అందించి వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. వనస్థలిపుర ంతో పాటు పరిసర ప్రాంత వాసులకు నాణ్యమైన పట్టు చీరలను ఉత్పత్తి దరలకే అందించాలనే సంకల్పంతో వావా కలర్స్ క్లాత్ షో రూమ్‌ను ప్రారంభించామని నిర్వాహకులు ఉపేందర్‌రెడ్డి, విజయారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కవితారెడ్డిలు తెలిపారు.

# తెలుగుకు పూర్వవైభవం రావాలి

## సినీ నటులు తనికెళ్ల భరణి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గొప్పనైన తెలుగు భాషకు స్వరాష్ట్రాల్లో జరుగుతున్న నిరాదరణ వాంఛనీయం కాదని ప్రముఖ కవి,సినీ నటులు తనికెళ్ల భరణి అన్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడుల్లో ఉన్న పాటి భాషాభిమానం కూడా మనకు లేదని, విదేశాల్లో 10వ తరగతి ఇంటర్మీడియట్ స్థాయిలో చదువుతున్న పిల్లలు సొంతగా పద్యాలు రాసి అవధానాలు చేసే విధంగా భాషాభిమానం పరిఢవిల్లుతోందని అన్నారు. పిల్లలకు తెలుగు భాష ఒంటపట్టించే విషయంలో తల్లిదండ్రులే బాధ్యత తీసుకోవాలని, భాషకు పూర్వ వైభవం తీసుకురావాలని భరణి సూచించారు. పరి షత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ సారస్వత పరిషత్తు తెలుగు భాషా సంస్కృఎతుల వికాసానికి అవిరళంగా,అవి చ్ఛిన్నంగా కృఎషి సాగిస్తున్నదని అన్నారు.పరిషత్ లోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో శుక్రవారం సాయంత్రం జరిగిన సభలో 2024 సంవత్సరానికి 8 మంది సాహితీవేత్తలకు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తనికెళ్ల భరణితో కలిసి పురస్కారాలు ప్రదానం చేశారు. ఎర్రం రెడ్డి రంగనాయకమ్మ పురస్కారాన్ని ఆచార్య కాత్యాయని విద్మహేకు, ఆచార్య యశోదా రెడ్డి పురస్కారాన్ని డాక్టర్ పి. భాస్కరయోగికి, డాక్టర్ బెజవాడ గోపాల్ రెడ్డి పురస్కారాన్ని మోతుకూరి నరహరి కి, డాక్టర్ చింతపల్లి వసుంధర రెడ్డి జానపద సాహిత్య పురస్కారాన్ని ఆచార్య ఎన్.భక్తవత్సల రెడ్డికి, ఆలూరి బైరాగి పురస్కారాన్ని నాగవరం బాలరాం కు, డాక్టర్ వానమామలై వరదాచార్య పురస్కారాన్ని డాక్టర్ వెలుదండ సత్యనారాయణకు, ఆచార్య రావికంటి వసునందన్ పురస్కారాన్ని రేడియం కు, డాక్టర్ దివాకర్ల వెంకటా వధాని పురస్కారాన్ని డాక్టర్ తిరుమల శ్రీనివాసచార్యకు ప్రదానం చేశారు. పురస్కారం కింద ఒక్కొక్కరికి 5000 రూపాయల నగదు, పురస్కార పత్రం, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతం ఉపన్యాసం చేశారు. పురస్కార గ్రహీతలను పరిచయం చేశారు.డాక్టర్ వసుంధరా రెడ్డి, ఆచార్య సుమతీ నరేంద్ర, డాక్టర్ పి. లక్ష్మీరెడ్డి అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.

# కాంగ్రెస్‌ను ప్రశ్నించే నైతికత మందకృష్ణ మాదిగకు లేదు

## పిడమర్తి రవి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎద్దేవా చేస్తూ ఉద్యమం చేస్తామని మందకృఎష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను మాదిగ జేఏసీ తరపున యావత్తు తెలంగాణ మాదిగ జాతి తరపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ అంశంలో సానుకూలంగా ఉన్నామని ప్రకటించినాక కూడా వారిపై ఒత్తిడి చేయడం ఏంటి అని బిజెపితో అంటకాగుతూ మాదిగ జాతి సంక్షేమం మరచి మళ్లీ ఒకసారి మాదిగ జాతిని నష్ట పరచాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమనిఆయన హెచ్చరించారు.తెలంగాణలోబిజెపితో పొత్తు పెట్టుకున్నా మందకృఎష్ణ మాదిగ ఎలక్షన్లలో ఓట్లు బిజెపికి అడిగి వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ని ప్రశ్నించడం మందకృఎష్ణ మాదిగ నైతికతను ప్రశ్నార్ధకంగా మారుస్తుంది అని అన్నారు. మీతో సానుకూలంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు తర్వాత వర్గీకరణ అంశంలో దానికి చట్టబద్ధత ఎందుకు తేవడం లేదు అని ప్రశ్నించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న మందకృఎష్ణ మాదిగ ఆంధ్రప్రదేశ్లో బిజెపితో పొత్తు పెట్టుకున్న కూటమి ప్రభుత్వం పై ఎందుకు ఒత్తిడి తేవడం లేదు అని, వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని చంద్రబాబు నాయుడును కలిసి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ వెంటనే జరిగేటట్లు చేయాలని మందకృఎష్ణ మాదిగను కోరారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత రెడ్డి ప్రభుత్వం కృఎషి చేస్తుంది అని తొందరలోనే ఆ విషయంలో స్పష్టత రానున్నదని ఆయన తెలియజేశారు.

## వనస్థలిపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ప్రారంభమైన శ్రీ వారి బ్రహ్మోత్సవాలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య దంపతులు ఆలయ కమిటి సభ్యులు, భక్తులతో కలిసి జ్యోతి ప్రజ్వలన ద్వారా ఉత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం విష్వక్సేనారాదన, వాసుదేవ పుణ్యాహవాచనము, రక్షా బంధనము, వరిణి సమర్పణ, రుత్విగ్వరణము, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాదన, అంకురార్పణ కార్యక్రమాలతో పాటు శేష వాహనంపై తిరువీధి ఉత్సవము, నివేదన, తీర్ధ ప్రసాగ గోష్టి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీ వారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటి జనరల్ సెక్రటరీ పి. సత్యనారాయణ, వైస్ చైర్మన్ బి.వి పాపారావు, కోశాధికారి శ్రీధర్‌చ, సహాయ కోశాధికారి జె. రామలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, సభ్యులు సునీల్‌కుమార్, రమేష్‌బాబు, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 6న ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో బతకమ్మ వేడుకలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల మేలు కలయికైనా బతుకమ్మ పండుగ వేడుకలను పెద్దఎత్తున ఆమ్ ఆద్మీ పార్టీ, మహిళా విభాగం నిర్వహిస్తుందని ఆప్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమున గౌడ్ లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో హేమ జిల్లోజు, నర్సింగ్ యమున గౌడ్ లు మాట్లాడారు. 5వ రోజు అట్ల బతుకమ్మ సందర్భంగా ఈ నెల 6 న సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ నెక్ లేస్ రోడ్, ప్యూపిల్స్ ప్లాజా లో ఆమ్ ఆద్మీ పార్టీ, మహిళా విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కులమతాలకతీతంగా సకల జనులు, సబ్బండ వర్గాలు కలిసి సాంస్కృతిక సమభావన, సామరస్యం చాటుకుంటూ బతుకమ్మ ఆడాలని కోరారు. తెలంగాణ ప్రజలు జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతీ ,సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మహిళలందరూ ఆప్ మహిళా విభాగం నిర్వహించే ఈ బతుకమ్మ వేడుకలలో పాల్గొని పాటలు పాడి, ఆడి ఏకత్వస్ఫూర్తిని చాటుతారని అన్నారు. గొప్ప స్వాభిమానంతో జరిగే ఈ బతుకమ్మ వేడుకలలో అన్ని వర్గాలవారు పాల్గొని విజయవంతం చేయాలనీ వారు కోరారు. ఈ సమావేశంలో ఆప్ డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు డాక్టర్ లాక్ష్యా, జిల్లా నాయకులూ ఫర్ హాత్ ఉన్నిసా, మౌనికా తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు అభినందనలు తెలిపిన కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : నిజామాబాద్ పాత కలెక్టరేట్ గ్రౌండ్ లో పిసిసి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారి నిజామాబాద్ కి విచ్చేసిన మహేష్ కుమార్ గౌడ్ కి అభినందన సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మహేష్ కుమార్ గౌడ్ ని అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి ఇంచార్జి దీపాదాస్ మున్షి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీలు సురేష్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యూరోపియన్ చెస్ క్లబ్ టోర్నమెంట్‌కి ఎంపికైన ఏకాగ్ర చెస్ అకాడమీ క్రీడాకారులు




సోమాజిగూడ/మేజర్ న్యూస్. ప్రపంచ ఛాంఫియన్స్ ఆడే చెస్ టోర్నమెంట్టైన యురోపియన్ చెస్ క్లబ్ కు ఏకాగ్ర చెస్ అకాడమీ సూపర్ ట్విన్స్, వరల్డ్ టాప్ ర్యాంకర్స్ అమయ అగర్వాల్, అనయ్ అగర్వాల్ ఆడబోతుండటం గర్వకారణంగా ఉందని ఏకాగ్ర చెస్ అకాడమీ సీఈఓ సందీప్ నాయుడు, ఛీఫ్ కోచ్ చైతన్య అన్నారు. గురువారం ఏకాగ్ర చెస్ అకాడమీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అమయ, అనయ్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. ఈనెల 19న సెర్బియాలో జరుగనున్న యురోపియన్ చెస్ క్లబ్ లో అమయ అగర్వాల్, అనయ్ అగర్వాల్ లు ఆడబోతున్నారని, ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ టోర్నమెంట్స్ లో తమ సత్తా చాటారని అన్నారు. ప్రపంచ ఛాంపియన్స్ పాటు హేమాహేమీలు ఆడే ఈ టోర్నమెంట్లో అమయ, అనయ్ లు తప్పక విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రోజూ గంటల తరబడి చెస్ ను ఆడి వారి ప్రతిభకు పదును పెడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో పనాషా అగర్వాల్, కోచ్ భరత్, శీతల్ లు పాల్గొన్నారు.

# మహేష్‌కుమార్‌గౌడ్‌కు కుట్ల నర్సింహ్మా యాదవ్ శుభాకాంక్షలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః టి పిసిసి అద్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్‌లో జరిగిన సన్మాన కార్యక్రమానికి టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్‌తో కలిసి వెళ్లిన కుట్ల నర్సింహ్మా మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద కార్పొరేటర్, అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధి లోని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ వద్ద శుక్రవారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ అధికారులతో కలిసి పర్యటించారు. ఇక్కడ నెల కొన్న స్థానిక సమస్యలను ఆయన పరిశీలించారు. లైట్స్ వెలగక అంధకారం నెలకొంటుందని స్థానికులు తెలపడంతో, కార్పొరేటర్ స్పందించారు. వెంటనే ఆయన అధికారులతో మాట్లాడి,వాటిని మరమ్మతు చేయించారు. తదుపరి హెచ్ఎండీఏ, జీ హెచ్ఎంసీ అధికారులతో కలిసి మినీ ట్యాంక్ బండ్ పై టైల్స్ రిపేర్, సేవరేజ్ డైవర్షన్ పనులను, సుందరీకరణ పనులను కాంట్రాక్టర్ కి చూపించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డిఏ డి.ఈ రామారావు, మహేష్, నవీన్, మధు, తపన్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : 11 మల్లంపేట్, ఏసీ టైర్ ఫీడర్ లో ఉదయం 10 నుండి 11:30 వరకు ఇంద్రానగర్, 11కేవీ తరుణ్బస్వాని, ఎస్ఎల్జి లో ఉదయం 11:30 గంటల నుండి 1 గంటల వరకు హందా రోడ్ వైండింగ్ వర్క్ కోసం తరుణ్బస్వాని, శ్రీనిది ప్రాజెక్టు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని బాచుపల్లి ఏఈ శాంతకుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

### పాపిరెడ్డి కాలనీలో ఘనంగా బతుకమ్మ సంబురాలు
### ఆట, పాటలతో మహిళలు, చిన్నారుల సందడి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కాలనీలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా మహిళలు ఆట, పాటలతో సందడి చేశారు. బతుకమ్మలతో చిన్నారులు, పెద్దలు పాటలు పాడుతు, దాండియా ఆడుతు ఆకట్టుకున్నారు.

### తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రావుల శ్రీనివాస్
నియామక పత్రం అందజేసిన వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి కురుమ




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ సామాజిక చైతన్య వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రావుల శ్రీనివాస్ కురుమ నియమితులయ్యారు. ఈ మేరకు వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ఉత్తర్వులు జారీ చేస్తు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను తెలంగాణ సామాజిక చైతన్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు చైతన్య వేదికను పటిష్టం చేయడంతోపాటు సమాజంలోని బడుగులలో చైతన్యం తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# అవినీతి, లైంగిక వేధింపులకు పాల్పడుతున్న బాసర ట్రిపుల్ ఐటీ వీసీ వెంకట రమణను వెంటనే పదవి నుంచి తొలగించాలి

## ఓ.యూ విద్యార్థి జేఏసీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బాసర ట్రిపుల్ ఐటీ ఇంఛార్జి వీసీ వెంకట రమణపై అవినీతి, అక్రమాలు, మరియు లైంగిక వేధింపుల కి పాల్పడుతున్నాడని ఓ .యూ విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. ఓయూ జేఏసీ మరియు వివిధ విద్యార్థి సంఘాల జేఏసీ అధ్యక్షుడు సర్దార్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఆయనను తక్షణమే పదవి నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన జేఏసీ నాయకులతో కలిసి మాట్లాడుతూ వెంకట రమణ బాసర ట్రిపుల్ ఐటీలో ఇంఛార్జి వీసీగా పనిచేస్తూ లక్షల రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని అక్రమంగా లక్షల రూపాయల నిధులను కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయనీ, యూనివర్సిటీకి అవసరం లేకున్నా నూతన వాహనాలు కొనుగోలు చేస్తూ, హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆఫీసు ద్వారా ట్రిపుల్ ఐటీ ఉద్యోగులుగా ప్రైవేటు వ్యక్తులను చేర్పించి, వారికి భారీ జీతాలు చెల్లించినట్లు ఆరోపించారు. **పదవీ కాలం ముగిసినా కొనసాగింపు....** వెంకట రమణ గత పదేళ్లుగా సీనియర్ ప్రొఫెసర్గా విద్యార్థులకు పాఠాలు చెప్పకుండానే, రాజకీయ నాయకుల సిఫారసుతో ఉన్నత విద్యా మండలిలో వైస్ ఛైర్మన్-2గా కొనసాగుతున్నట్లు ఆరోపించారు. పదవీ కాలం ముగిసినా ఎలాంటి అధికారిక ఆర్డర్ లేకుండా 9 నెలలుగా కొనసాగుతుండడంపై కూడా విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. అంతేకాకుండా వెంకట రమణ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, మహిళా ఉద్యోగులను వేధించినట్లు తమ దృష్టి కి వచ్చిందనీ , అలాంటి లైంగిక వేధింపులకు పాల్పడినందుకు ఆయనపై నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండు చేశారు. అలాగే, తనకు లొంగని మహిళా ఉద్యోగులను తొలగించి, తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు అవకాశాలు కల్పించినట్లు కూడా ఆయనపై పలువురు ఆరోపణలు చేశారని తెలిపారు. వెంటనే వెంకట రమణ పై ఉన్న అవినీతి ఆరోపణలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, విజిలెన్స్ విచారణ చేయించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. బాసర ట్రిపుల్ ఐటీ ప్రతిష్టను కాపాడాలని, పేద విద్యార్థుల హక్కులను రక్షించాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో వెంకట రమణను వెంటనే తొలగించి, ఆయన చేసిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని విద్యార్థి జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. సమావేశం లో నాయకులు ప్రశాంత్ , రంజిత్, ప్రవీణ్ కుమార్, దుగ్గి, సురేష్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వీ వల్లభనేని స్టూడియోస్ ఆధ్వర్యంలో నవంబర్ 30, డిసెంబర్ 1న జరుగనున్న కాస్ట్యూమ్ ఫ్యాషన్ అవార్డ్స్ (సిఎఫ్ఏ)2024



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాస్ట్యూమ్ ఫ్యాషన్ అవార్డ్స్ () 2024ని నవంబర్ 30 మరియు డిసెంబర్ 1, 2024 తేదీలలో నగరంలోని జె ఆర్ సి కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించనున్నట్లు ఆర్వీ వల్లభనేని స్టూడియోస్ ప్రకటించింది. ఇది టాలీవుడ్ సినిమా వైభవానికి తోడ్పడుతున్న సాంకేతిక నిపుణులు మరియు కాస్ట్యూమ్ డిజైనర్ల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే ప్రయత్నమని, దక్షిణ భారత దేశంలో భారీ స్థాయిలో నిర్వహించబోతున్న తొలి అవార్డుల వేడుక ఇదేనని వల్లభనేని స్టూడియోస్ ప్రతినిధులు వల్లభనేని గోపీచంద్ , అరుణ శ్రీ సుకల తెలిపారు. ఈ అవార్డులకు సంబంధించిన విశేషాలతో పాటుగా, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అక్టోబర్ 4, 2024న హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాలిద్ ఆల్ బలూషి , డాక్టర్ కబీర్ కె వి , వల్లభనేని గోపీచంద్ , డాక్టర్ అజితా సురభి, అరుణ శ్రీ సుకల , శివానీ గుప్తా తదితరులు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి సంబంధించిన కీలక అంశాలను వారు వెల్లడించారు. షెడ్యూల్ చేయబడిన సిఎఫ్ఏ అవార్డ్స 2024, టాలీవుడ్ విజువల్ స్టోరీ టెల్లింగ్ మరియు ఫ్యాషన్లను రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన కాస్ట్యూమ్ డిజైనర్లు మరియు ఫ్యాషన్ నిపుణుల అసాధారణ సహకారాలపై దృష్టి సారిస్తుంది. ఈ సంవత్సరం, అవార్డుల వేడుకలో అంతర్జాతీయ ప్రతినిధులు మరియు ప్రత్యేక ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. శ్రీ వల్లభనేని గోపీచంద్ స్థాపించగా అరుణ శ్రీ సుకల నేతృత్వంలో ఆర్వీ వల్లభనేని స్టూడియోస్ కళాత్మకత, ఆవిష్కరణ మరియు సస్టైనబిలిటీని గౌరవించే ఈవెంట్లను నిర్వహించడం ద్వారా ఫ్యాషన్ పరిశ్రమకు నాయకత్వం వహిస్తుంది. చలనచిత్రాలకు జీవం పోసినప్పటికీ తరచుగా పట్టించుకోని క్రాఫ్టను గుర్తించాలనే ప్రయత్నంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భారతదేశం యొక్క ఫ్యాషన్ మరియు చలనచిత్ర పరిశ్రమల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. టాలీవుడ్ వైభవాన్ని సజీవంగాముందుకు తీసుకువెళ్తూ తెర వెనుక అవిశ్రాంతంగా పని చేసే వ్యక్తులకు సిఎఫ్ఏ అవార్డులు ఒక నివాళి అని అరుణశ్రీ సుకల తెలిపారు. ఈ కార్యక్రమంలో అవర్ థ్రెడ్ అవర్ ప్రైడ్ పేరిట ఆర్వీ స్టూడియోస్ లేబుల్ తో భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించారు.

# ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రధాన డిమాండ్తో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 100 అసెంబ్లీ నియోజకవర్గాలలో మాదిగల అసెంబ్లీ సమ్మేళనం... దళిత బహుజన సమితి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని మరియు జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రధాన డిమాండ్తో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 100 అసెంబ్లీ నియోజకవర్గాలలో మాదిగల అసెంబ్లీ సమ్మేళనం నిర్వహిస్తామని దళిత బహుజన సమితి రాష్ట్ర అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్క్లబ్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతిపెద్ద కులమైన మాదిగ నాయకులకు తెలంగాణ రాష్ట్రంలో న్యాయం జరిగే విధంగా వర్గీకరణ కమిటీకి తమ సమగ్ర నివేదిక ఇస్తామని ఆయన అన్నారు. అందులో భాగంగా 100 నియోజకవర్గాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి మాదిగల సమ్మేళనాలు నిర్వహించి సమగ్ర సమాచారం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీ సమ్మేళనాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయం లో దాట వేత ధోరణి నీ ప్రదర్శించింది అని , కావాలనే వారు వర్గీకరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అప్పగించారు అని ఆరోపించారు. తమ పోరాటం తో తప్పని సరిగా రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ అంశాన్ని త్వరలోనే చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు . సమావేశం లో నాయకులు ముత్య పాక నర్సింగ్ రావు, రాపోలు రాములు , సురేష్,రమేష్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## హైద్రాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసిన కార్పొరేటర్ సామల హేమ

### అర్హులైన లబ్దిదారులకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సూచన మేరకు సీతాఫలమండి కార్పొరేటర్ సామల హేమ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం శుక్రవారం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్‌తో సమావేశమయ్యారు. వివిధ అంశాలపై పద్మారావు గౌడ్ అందించిన లేఖలను, ప్రతిపాదనలను కార్పొరేటర్ సామల హేమ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు అందించారు. సీతాఫలమండి సుభాష్ చంద్రబోస్ నగర్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ నివాసాలను స్థానిక అర్హులైన లబ్దిదారులకే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అంబానగర్‌లో జీఓ 58లో భాగంగా క్రమబద్ధీకరించిన పట్టాలను జారీ చేయాలని కోరుతూ పద్మారావు గౌడ్ చేసిన ప్రతిపాదనలను సామల హేమ ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. ఆయా ప్రతిపాదనలకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని సామల హేమ పేర్కొన్నారు.

## దుర్గామాత ఫ్రెండ్స్ అసోసియేషన్ దేవి మండపం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదయ్య దుర్గామాత ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదయ్య నహర్ వద్ద దేవి మండపం ఏర్పాటు చేశారు. నిత్యం అమ్మవారికి కాలనీవాసులు శ్రద్ధతో పూజలు భజనలు మరియు తీర్థ ప్రసాదాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, నాగేష్, కౌశిక్, ప్రసాద్ ముక్తి, సాత్విక్, పజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మ గుడికి కమిషనర్ సివి ఆనంద్‌కు ఆహ్వానం – గుర్రం పవన్ కుమార్ గౌడ్



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్; మధురనగర్ కాలనీ లో వెలిసిన శ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాల లో భాగంగా ఈ నెల 9న మూల నక్షత్రం సందర్భంగా చండి హోమము మరియు అన్నప్రాసదా కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ను దేవాలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ మరియు ఆలయ సభ్యులు లష్కర్ జిల్లా కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

## మావురాల పెద్దమ్మ గుడిలో శ్రీ గాయత్రి దేవి అవతారం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; దేవి శరన్నవరాత్రి మహోత్సవ సందర్భంగా మొదటి రోజు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారము రెండో రోజు గాయత్రి మూడో రోజు అన్నపూర్ణ ఇలా తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలుగా ఇక్కడ అమ్మవారికి నిత్యము రోజు ఉదయం నుంచి రాత్ర వరకు చతుషష్ఠ్యుపచార పూజలు, లలితా సహస్రనామ, కుంకుమార్చన, రోజు నైవేద్యం ఆర్తి మంత్రం ఉంటుంది అలాగే వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదం ఇవ్వడం జరుగు తుంది అని పంతులు శ్రీ భాస్కర్ బట్ల చలపతి శర్మ తెలిపారు.